అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-6. బొంబాయి-1. కలకత్తా-7.

13/2/57

ఆంధ్రపత్రిక

300933

ఎల్లప్పుడూ వాడండి.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
అమోఘమైనఆయుర్వేదమందు. సర్వరోగములను నివారించుటకు, స్వస్థతి చేకూర్చుటకు చక్కని టానిక్, నరముల, బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, ఇతరరోగములకు బాగావనిచేస్తున్నది.
కవిరాజ్
ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లోయర్-చిత్‌పూర్ రోడ్, కలకత్తా-1.

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 310 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 13-2-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

నాగార్జునసాగరానికి ఈ ఏడు $5\frac{1}{2}$ కోట్లు మాత్రమే మంజూరు

ఇజ్రేల్ షరతులకు హామర్షెల్డ్ నిరాకరణ

ముందుకర్తవ్యంసమితిచర్చించాలనిసూచన: ఆంక్షలవల్ల కొత్తచిక్కులు రావచ్చని హెచ్చరిక

న్యూయార్కు, ఫిబ్రవరి 11: ఈజిప్టునుంచి సైన్యాలను ఉపసంహరించలేదని ఇజ్రేల్‌మీద ఆంక్షలు, అవీ, విధించడానికి పూనుకుంటే, కొత్తచిక్కులు ఏర్పడగలవని సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ నేడు తమ నివేదికలో ఒక హెచ్చరిక చేశారు.

సమితికి ఇజ్రేల్ దురాక్రమణ వ్యవహారాన్ని గూర్చి సమర్పించిన తమ నివేదికలో శ్రీ హామర్‌షెల్డ్ ఈహెచ్చరిక చేశారు. సమితి దీనిని దీనితోపాటు ఇజ్రేల్ తిరస్కారాన్ని గూర్చి చర్చించడానికి రేపో, ఎల్లుండో సమావేశం అవుతుంది. ఇజ్రేల్ ఈతిరస్కారాన్ని ప్రతిహతం చెయ్యడానికి ఆంక్షలు విధించాలని ఆసియా ఆఫ్రికా రాజ్యాల వర్గంవారు కోరుతున్నారు. సమితి ఈసమావేశంలో ఇటువంటి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని గూడా వీరు నిశ్చయించుకున్నారు.

ఇక సమితి తీర్మానాలను ఇజ్రేల్ పాటించేట్లు చెయ్యడానికి తాను ఏమి చెయ్యాలో ఆదేశించవలసిందిగా శ్రీ హామర్‌షెల్డు తన నివేదికలో సమితిని కోరారు. సమితి ఇందునిమిత్తం సమిష్టి చర్యలను సూచించవచ్చు. అయితే పిటీవల్ల అనుకున్నట్లు శాంతి యూరోపియన్ పరిష్కారానికి బదులు ప్రతిగాదాలు పొటమరించినా పొటమరచవచ్చు అన్నారు.

ఇజ్రేల్ కొత్తపరతు

సమితి కార్యదర్శితో మాట్లాడుతూ ఇజ్రేల్ "ప్రతినిధి" తాము పూర్వం పెట్టిన షరతులకు నిన్న ఇంకో కొత్త షరతును చేర్చారు. సూయజ్ కాల్వ నుండా తమ నౌకలను స్వేచ్ఛగా పోనివ్వాలని కోరారు. గాజానుంచి ఇజ్రేల్ సైన్యాలు తొలగడానికిముందు తమకు ఇట్టి హామీ ఇవ్వాలన్నారు. ఈ విషయాన్నిగూడా శ్రీ హామర్‌షెల్డ్ తమ నివేదికలో పేర్కొన్నారు.

అయితే శ్రీ హామర్‌షెల్డ్ ఇజ్రేల్ ఈ షరతులను అన్నింటిని తిరస్కరించారు. ఇజ్రేల్‌మీద ముందుకాలంలో ఉద్ధతిని చూడను అని ఈజిప్టుచేత హామీలు ఇప్పించవలసిందంటూ కోరిన కొద్దికొనుగూడా ఆయన తిరస్కరించారు. ఈజిప్టుమీద ఉద్ధతిని సాగించడమే గాక, ఆ దేశం నేలను ఆక్రమించుకొని, కదలనన్నా, కదలకుండా ఇజ్రేల్ కూర్చుంటూవుంటే, ఈజిప్టును తాను ఇటువంటి హామీలు ఇవ్వవలసిందిగా కోరడం పాసగదని స్పష్టంగా చెప్పివేశారు.

సమితి కార్యదర్శికి ఇజ్రేల్ లేఖ

ఇజ్రేల్ ప్రభుత్వం సమితి కార్యదర్శికి తన తిరస్కారాన్ని వివరిస్తూ ఒక లేఖ వ్రాసింది. అందులో ఇట్లా అంది. ఈ ఉపసంహారం ఏ ప్రాతిపదికన జరగవలసివున్నదో, తెలిస్తేనే గాని మేము ఏ మాట చెప్పలేము. తిరిగి ఈజిప్టుఉద్ధతిని చూపిస్తుందా? లేక శాంతికోసం ప్రయత్నిస్తుందా? ఇందులో ఏ విషయం ప్రాతిపదికగా మేము సైన్యాన్ని ఉపసంహరించవలసి వుంది? ఇది తెలియకుండా మా సైన్యాన్ని ఉపసంహరించమనడం న్యాయంకాదు అని ఇందులో సమితి కార్యదర్శికి ఇజ్రేల్ తెలియజేసింది.

ఇది అంతా చూడగా అసలు ఫిబ్రవరి 2 తీర్మానాన్ని ఇజ్రాయల్ ఆమోదించిందా, లేదా, అన్న అనుమానం కల్గుతున్నదని శ్రీ హామర్‌షెల్డ్ తన నివేదికలో పేర్కొన్నారు.

సమితి సేనలను తమ సరిహద్దుల్లోనికి రానిచ్చి, ఈజిప్టు ఇజ్రేల్ సరిహద్దు భూముల్లో నిల్వనిస్తారో, నిల్వనియ్యరో అన్న అనుమానంగూడా కల్గుతున్నదన్నారు.

పశ్చిమాసియాలో శాంతిఅవసరం

పశ్చిమఆసియాలో శాంతియుతమైన పరిస్థితి ఏర్పడ్డం ప్రపంచానికి అవసరం. అక్కడి దేశాలకుగూడా ఆ శాంతి

(శ్రీ వ పేజీ చూడుడు)

ఐక్ మాక్మిలన్ సమావేశం

మార్చి 3వ వారంలో

థామస్‌విల్లే, ఫిబ్రవరి 11: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌లు మార్చిలో 21-24 తేదీలలో బెర్ముడాలో కలుసుకుంటారు. అంతః పూర్వం వాషింగ్టన్‌లో బ్రెంచి ప్రధాని శ్రీ మాలేమధ్య, శ్రీ ఐసెన్‌హోవర్ మధ్య మంతనాలు జరుగుతాయి. ఈనెల 26,27 లలో ఇవి జరుగుతాయి.

ఫ్రాన్స్ ఆల్జీరియాలు సమ్మతించే రాజీ పథకం

---కృష్ణమీనన్ కృషి

న్యూయార్క్, ఫిబ్రవరి 11: ఫ్రాన్స్‌కు ఆల్జీరియా జాతీయవాదులకు ఆమోదయోగ్యంగా వుండగల ఒక రాజీ పథకాన్ని రూపొందించడానికి శ్రీకృష్ణమీనన్ జపాన్, ఫిలిప్పయిన్స్, తాయ్‌లాండులతో చర్చిస్తున్నట్లు తెలిసింది.

సమితి రాజకీయ సంఘంలో త్వరలో ప్రవేశపెట్టబోయే తీర్మానానికి అమెరికా సహకారం కూడా వుండగలదని భావిస్తున్నారు.

ఫ్రాన్స్, ఆల్జీరియా ప్రజా ప్రతినిధులు రాజీ సంభాషణలు ప్రారంభించాలని మాత్రమే యీ తీర్మానం కోరుతుంది. ఆల్జీరియా ప్రజల స్వయం నిర్ణయాధికారం గుర్తించమని ఫ్రాన్స్‌ను కోరుతూ 18 ఆసియా ఆఫ్రికా దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రస్తుతం సమితి రాజకీయ సంఘం చర్చిస్తోంది. అయితే సర్వసభ్య సమావేశంలో యీ తీర్మానం నెగ్గుతుందా అన్నది సందేహంగా వున్నది.

అందరికీ ఆమోదకరంగా వుండగల పథకం రూపొందగలదని శ్రీ మీనన్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది.

రాజకీయ సంఘంలో వాద ప్రతివాదాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 11: సమితి రాజకీయ సంఘం నేడు ఆల్జీరియా సమస్య చర్చిస్తుండగా, మధ్యలో ఈజిప్టు ప్రస్తావన వచ్చింది. అరబ్ ప్రతినిధులు ఈజిప్టుపై ఇజ్రేల్ దురాక్రమణ చేసిందంటూ వాదించినందుకు ఇజ్రేల్ ప్రతినిధి ఎమిలీనాసర్ అభ్యంతరం చెల్లడించారు.

ఇందుకు ఈజిప్టు ప్రతినిధి ఒమర్ లత్‌ఫీ బదులు చెపుతూ ఆల్జీరియా సమస్య చర్చలో పాలస్తీనా సమస్యను ప్రసక్తి తాను ప్రస్తావించనే లేదని కనుక నాసర్ ప్రసంగాన్ని నిలుపు చేయించాలని కోరారు. కాని నాసర్ తనపట్టు విడలేదు. దానిమీద అధ్యక్షుడు శ్రీ బెలాండీ కల్పించుకుని యీ ఆరోపణల యుద్ధం ఆపుజేయమని విజ్ఞప్తిచేశారు.

261 మంది మరణం

గతవారంలో ఆల్జీరియా అంతటా జరిగిన కల్లోలంలో మొత్తం 261 మంది విప్లవకారులు మరణించినట్లు అధికార వర్గాలద్వారా తెలిసింది. దాదాపు 200 మంది పట్టుపడ్డారు.

గతవారంలో ఆల్జీర్స్‌నగరంలో 18 మంది మరణించారు. గస్తీపోలీసులు, సైనికులు, అతి జాగ్రత్తగా పహరా ఇస్తున్నారు.

ముగ్గురికి ఉరి

ఆల్జీర్స్‌నగరంలో యీ ఉదయం ముగురు యువకులను ఉరితీశారు. ఇంగులో ఫెర్నాండ్ పిటన్ అనే ఒక యూరపియన్ కమ్యూనిస్టు కూడా వున్నాడు. ఇలా యూరపియన్ కమ్యూనిస్టులను ఉరితీయడం ఆల్జీరియాలో ఇదే ప్రథమం.

భుషావల్-సూరత్ రైలు ప్రమాదం

33 మందికి గాయాలు

బొంబాయి, ఫిబ్రవరి 11: భుషావల్-సూరత్ మార్గంలో ఉన్న ఎరండోల్ అనే రైలుస్టేషనులోకి, ఇవాళ వేకువఝామున చేరిన ఒక ప్రయాణికుల రైలు ప్రమాద వశాత్తు ఆ పట్టాలమీద నే నిలిచి ఉన్న సరుకు రవాణా రైలుతో ఢీకొన్నది. ఇందుమూలంగా 33 మందికి గాయాలు తగిలాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. (యీ వార్త సంగ్రహంగా నిన్ననే ప్రచురించాము-సం)

గాయపడినవారినందరినీ జల్గాం ఆస్పత్రిలో చేర్చారు. మిగతా ప్రయాణికులలో రైలు మామూలుప్రకారం ప్రయాణం కొనసాగించింది.

గాయపడ్డవారిలో గార్డు, ఫైర్‌మన్ కూడా ఉన్నారు. రెండు రైళ్లు ఇంజన్లు కొద్దిగా దెబ్బతిన్నాయి.

ప్రయాణికుల రైలును ప్రమాదవశాత్తు తప్పులైనులోకి రానిచ్చినందువల్ల యీ సంఘటన తటస్థించిందని తెలుస్తోంది.

ఇచ్చిన డబ్బు అట్టే ఖర్చు చేయలేక పోతున్నారని కేంద్రప్రభుత్వ భావం

యంత్ర సామగ్రి లోపం, ఇతర ఇబ్బందులవల్ల ప్రాజెక్టుపనిలో మాంద్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12: నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణంపనికి 1957-58 వ సంవత్సరానికి రు. $5\frac{1}{2}$ కోట్లు మాత్రమే ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికీ ప్రాజెక్టు నిర్వహణసంస్థకూ కేంద్రప్రభుత్వం తెలియచేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంపని అనుకొన్నంత చురుకుగా జరగకపోవడం కేంద్రప్రభుత్వం ఇంత తక్కువడబ్బు కేటాయించడానికిగల కారణాలలోఒకటి అ తెలుస్తున్నది. ఆ తరువాత "మావద్ద ఉన్న డబ్బునుబట్టి, మీరుచేసే ఖర్చునుబట్టి ఈ పద్దున ఎంత డబ్బు ఇవ్వాలి అనేది ఆధారపడి ఉంటుంది" అని కూడా కేంద్రప్రభుత్వం ఈ సందర్భంలో అంటున్నట్టు తెలుస్తున్నది.

ఈ సంవత్సరం నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణం పనికి మొత్తం రు. 11 కోట్లు కావాలని కేంద్రప్రభుత్వాన్ని, ప్రాజెక్టు నిర్వహణసంస్థ అడిగిందట. రు. 10 కోట్లు అయినా వస్తుందని అనుకున్నారు. అంతలో ఈ పద్దున రాష్ట్రప్రభుత్వానికి రు. 8 కోట్లు ఇస్తామని కేంద్రప్రభుత్వ ప్రతినిధులలో ఒకరు చెప్పారు.

ఇటీవల ప్రవీణుల సంఘం ఒకటి వచ్చి నాగార్జునసాగరం ప్రాజెక్టుపనిని పరిశీలించి ఈ సంవత్సరానికి ఈ పద్దున రు. $6\frac{1}{2}$ కోట్లు ఇవ్వవలసిందిగా కేంద్రప్రభుత్వానికి సిఫార్సుచేశారు. చిట్టచివరిక, ఈ సంవత్సరానికి నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణం పనికి రు. $5\frac{1}{2}$ కోటు ఇస్తామని రాష్ట్రప్రభుత్వానికీ, ప్రాజెక్టు నిర్వహణసంస్థకూ కేంద్రప్రభుత్వం తెలియచేసింది.

ఒక దశలో కేంద్రప్రభుత్వం వద్దనుంచీఈయేడు ఈ పద్దున రు. 13 కోట్లైనా వస్తుందన్న ఊహతో ఆ మొత్తాన్ని ఖర్చుచేయడానికి అవసరమయిన వివరాలను నాగార్జున ప్రాజెక్టు నిర్వహణసంస్థ తయారుచేసిందట.

కిందటిసారి జరిగిన సమావేశంలో రు. $10\frac{1}{2}$ కోట్లకంటే ఎక్కువ ఖర్చు కార్యక్రమాలను నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్వహణసంస్థ ఆమోదించింది.

ఇప్పుడురు. $5\frac{1}{2}$ కోట్లుమాత్రమేఇస్తామని కేంద్రప్రభుత్వంపథకం తయారు చేయడంవల్ల నిన్న జరిగిన ప్రాజెక్టు నిర్వహణసంస్థ సమావేశంలో ఆ మొత్తాన్ని వివిధ కార్యక్రమాలకూ కేటాయించారు. సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఇప్పుడు జరుగుతున్న సంవత్సరానికి నాగార్జున సాగరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వం కేటాయించిన రు 3 కోట్లలోనూ ఇంతవరకూ 1 కోటి 40 లక్షలు మాత్రమే ఖర్చయింది.

నిన్నటి సమావేశానికి ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకటరావు, నీటిపారుదల సాంకార్యాలు, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ప్రాజెక్టు నిర్వహణ సంస్థ ప్రధానాధికారి శ్రీ ఎస్. చక్రవర్తి, భారతప్రభుత్వ ఆర్థికశాఖ ప్రతినిధి శ్రీ. నారాయణస్వామి, కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘ సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్రప్రభుత్వ ప్రాజెక్టుల సలహాదారు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, ప్రాజెక్టు (అనకట్ట) ప్రధాన ఇంజనీరు శ్రీ జఫర్ అలీ, కాలువల ప్రధాన ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావు, శ్రీ దేశిభట్ల విశ్వనాథం హాజరయినారు.

ఇంతవరకూ జరిగిన ప్రాజెక్టునిర్మాణం పనిని ప్రాజెక్టు నిర్వహణసంస్థ నిన్నటి సమావేశంలో సమీక్షించారు. నిర్మాణం పనికి కావలసిన యంత్రాలు విదేశాల నుంచి రావడంలో కొన్నిచిక్కులూ ఆలస్యమూ ఉన్నందున ఇతరప్రాజెక్టు నిర్మాణంలో ఉపయోగించిన యంత్రాలను (ప్రస్తుతం అక్కడఅవసరం లేనివి) ఇక్కడికి తెప్పించి పనికొనసాగించాలని అభిప్రాయపడ్డారు. మనుషులచేత మాత్రమే జరిపించేపనులలో వీలయినంతవరకూ యంత్రాల వాడకాన్ని తగ్గించాలని తీర్మానించారు.

ఇంకా ఆమోదం రాలేదు

ప్రాజెక్టు మొదటిదశ మొత్తం ఖర్చు రు. 88 కోట్ల 18 లక్షలకూ కేంద్రప్రభుత్వం ఇంతవరకూ తన ఆమోదం తెలుపలేదు.

నాగార్జునసాగరం కుడికాలవను 21 వేల క్యూసెక్కులనీరు ప్రవహింపచేసేదిగా తవ్వాలని లోగడ చేసిన తీర్మానాన్ని నిన్నటి సమావేశంలో ప్రాజెక్టు నిర్వహణసంస్థ పునరుద్ఘాటించినది.

మరో ఆరునెలలపాటు ప్రాజెక్టు సిబ్బందికి ప్రాజెక్టుభత్యం ఇవ్వాలని నిర్ణయించారు.

రు. 5 లక్షల ఖర్చుతో ప్రాజెక్టు నిర్మాణస్థలంవద్ద 250 దుకాణాలను కట్టించాలని తీర్మానించారు.

నాగార్జునకొండలో బౌద్ధ నిక్షేపాలను తిన్నిభద్రం చేయించడానికి రు. 12 లక్షలదాకా అవసరమని తీర్మానించారు. బౌద్ధ నిక్షేపాలను భద్రం చేసేందుకూ అక్కడే ఒక కొండపై వస్తు ప్రదర్శనశాలను నిర్మించేందుకు రు. 5 లక్షలపైన అవుతుంది. మొదటి కార్యక్రమానికి రు. 6 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ కార్యక్రమానికి రు $14\frac{1}{2}$ లక్షలు అవసరమని నిర్వహణసంస్థ నియమించిన ప్రవీణుల ఉపసంఘం తమ నివేదికలో తెలియచేశారు. కాని, ఇందుకు రు 12 లక్షల వరకు మాత్రమే ప్రాజెక్టు నిర్వహణ సంస్థ ఆమోదించింది.

ఆసుపత్రి నిర్మాణం

80 మంది రోగులుండడానికి వీలయిన ఆసుపత్రి నిర్మాణం పని ప్రాజెక్టు నిర్మాణస్థలంవద్ద ప్రారంభమయింది. నది ఎడమవైపున ఉన్నత పాఠశాల ఒకదానినీ, వసతి గృహభవనమూ నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమం జూన్‌నాటికి పూర్తి అవుతుందనుకుంటున్నారు.

కేంద్ర కార్యాలయం భవనం నిర్మాణానికి వచ్చిన టెండర్లలో ధరలు

(5 పేజీ చూడుడు)

విద్యార్థుల లోకజ్ఞానం అభివృద్ధికి తరగతులు

ఉస్మానియా సహా 10 విశ్వవిద్యాలయాలలో ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: అలీఘర్, బరోడా, బొంబాయి, ఢిల్లీ, లక్నో, మద్రాసు, ఉస్మానియా, పాట్నా, పూనా, తిరువాన్కూర్, ఉత్కళ్ విశ్వవిద్యాలయాలు, యీ సంవత్సరం, ఏదో ఒక రూపంలో విద్యార్థుల ప్రపంచజ్ఞానానికి సంబంధించిన బోధనను ప్రవేశపెట్టటానికి నిర్ణయించాయని కేంద్ర విద్యాశాఖ సలహాదారు శ్రీ కె. జి. సయిదీన్ చెప్పారు.

ప్రపంచ జ్ఞాన విషయాలకు సంబంధించిన ఒక సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతూ, కలకత్తా, బార్కీ విశ్వవిద్యాలయాలు యీ తరగతులను 1958,59 లో ప్రారంభించవచ్చునని, యితర విశ్వవిద్యాలయాలు గూడా యీ సిద్ధాంతాన్ని ఆమోదించి, సమాచారాన్ని సేకరిస్తున్నాయనీ, శ్రీ సయిదీన్ తెలియజేశారు.

సాంఘిక, సృష్టి పరిశీలన శాస్త్రాలు, మానవ తత్వశాస్త్రాలు (హ్యూమానిటీస్), వీటిని బోధించే మార్గాలు ఈ ప్రపంచ జ్ఞానానికి సంబంధించిన అంశాలుగా పేర్కొనటం జరిగింది.

ప్రపంచ జ్ఞానబోధన క్రమాన్ని ప్రవేశపెట్టటంలో, కేంద్రప్రభుత్వం తోడాటు, వివిధ విశ్వవిద్యాలయాలు యింతవరకు అమలు జరిపిన చర్యలను వివరిస్తూ యీ తరగతులను ప్రవేశపెట్టటం విద్యారంగంలో ఒక కొత్త ప్రయోగం కాగలదని శ్రీ సయిదీన్ తెలియజేశారు. ప్రస్తుత విద్యావిధానం ఒకే అంశంలో మితిమీరిన ప్రావీణ్యానికి దోహదం కల్పిస్తున్నదనీ, యీ నూతన పాఠ్యక్రమంద్వారా, విద్యార్థి దృక్పథం, అభిరుచులు విస్తృతం కావటానికి అవకాశం ఉంటుందనికూడా విద్యాశాఖ సలహాకారు చెప్పారు.

"విద్యార్థి ప్రారంభదశలోనే ఈ ప్రపంచ జ్ఞాన విషయాలను నిర్బంధంగా బోధించటం తగదు. కాని యీ అంశాన్ని అభిమాన విషయంగా చేయటంలో ఎలాంటిప్రతిబంధకం ఉండదు. విద్యార్థినోవికాసానికి సరిఅయిన శిక్షణ యివ్వటం ద్వారా సక్రమ అభిరుచుల అభివృద్ధికి దోహదం కల్పించటమే యీ విధానం యొక్క ప్రధాన ఆశయము" అని శ్రీ సయిదీన్ వివరించారు.

బిమ్మట ప్రణాళికా సంఘ సభ్యుడు (విద్యావిషయిక) డాక్టర్ జె. సి. ఘోష్ ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయాల్లో, యిలాంటి బోధన విధానాన్ని ప్రవేశపెట్టటం పట్లహర్షాన్ని ప్రకటించారు.

"ప్రస్తుత విధానం ప్రకారం విద్యార్థి మూడు నాలుగు భాషలను వేర్పులోవలసివస్తున్నది. పైగా,విశ్వవిద్యాలయాలకు వస్తున్న విద్యార్థుల దక్షత గూడా అతంత మాత్రంగానే ఉన్నది.

ఈ కొత్త విధానం జయప్రదం కావటానికి యీ ప్రతిబంధకాలను తొలగించటం అవసరము." అని డాక్టర్ ఘోష్ చెప్పారు.

మాతృభాషలో శిక్షణ

ప్రపంచ జ్ఞాన విషయాలను, దీర్ఘకాలిక పద్ధతిగా, విద్యార్థి మాతృభాషలో బోధించి నప్పుడే, యథార్థమైన ఫలితం చేకూరుతుందని వీరు సలహా యిచ్చారు.

భారత్‌కు బ్రిటిష్ విమాన వాహక నౌక

లండన్, ఫిబ్రవరి 11: చిన్న చిన్న విమానాలను తీసుకుని పోగల "హార్డ్రెస్" అనే విమాన వాహకనౌకను, భారతదేశానికి అప్పగించేందుకు బ్రిటన్ త్వరలో అంగీకరిస్తుందని ఒక పత్రిక ప్రకటించిన వార్తపై భారత హైకమీషనర్ కార్యాలయం, బ్రిటిష్ నౌకాశాఖ కార్యాలయాలు ఎలాంటి వ్యాఖ్యానాన్నీ ప్రకటించలేదు.

ఒక విమాన వాహకనౌక కోసం భారతదేశం, బ్రిటిష్ నౌకాశాఖను బహుకాలంగా అర్థిస్తున్నదనీ, యీ అభ్యర్థన త్వరలో మంజూరు అవుతుందనీ "డెయిలీ ఎక్స్‌ప్రెస్" యీ ఉదయం ప్రకటించింది.

తెలంగాణ అభివృద్ధికి ధనసహాయం

ఆర్థిక విచారణ సంఘానికి మంత్రుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా, వెనుకపడిన ప్రాంతమైన తెలంగాణా అభివృద్ధికి ఇతోధిక ధనసహాయం చెయ్యాలని ఆర్థిక విచారణ సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ మంత్రులు కోరారట. అభివృద్ధి కార్యక్రమాల వ్యవహారం ప్లానింగు కమిషనూ, రాష్ట్ర ప్రభుత్వమూ తేల్చుకోవలసిన సంగతని ఆంధ్ర మంత్రులకు ఆర్థిక విచారణసంఘం చెప్పినట్టు ఆ సంఘ కార్యాలయం నుంచి నిన్నరాత్రి వెలువడిన ప్రకటన తెలియచేస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ ధనసహాయం చేయడానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరిస్తే ఆర్థిక విచారణ సంఘానికి అభ్యంతరమేమీ లేదట. ఆదాయాల పన్ను, ఎక్సయిజు పన్నులలో వాటా, కేంద్రప్రభుత్వం ఇచ్చే అప్పులపై వడ్డీ తదితర వ్యవహారాలుకూడా నిన్నటి సమాలోచనలలో పరిశీలనకు వచ్చినవని కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

21 మంది తెలంగాణ కాంగ్రెసువాదులతొలగింపు

కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్న ఫలితం

హైదరాబాదు, ఫిబ్రవరి 12: కాంగ్రెసు అభ్యర్థులపై ఎదురు పోటీ చేస్తున్నందుకుగాను 21 మంది తెలంగాణా కాంగ్రెసు సభ్యులను తాత్కాలికంగా సంస్థనుంచి తొలగిస్తూ హైదరాబాదు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీనూకల నరోత్తమరెడ్డి ఉత్తరువులు ఇచ్చారు.

"21మందిలో కొందరు స్వతంత్రులుగానూ, మరికొందరు ఇతరపార్టీల అభ్యర్థులుగానూ పోటీచేస్తున్నారు. వీరు కాంగ్రెసు పతాకను ఉపయోగిస్తూ కాంగ్రెసు అభ్యర్థులమని చెప్పుకుంటున్నారు. "రెండు ఎడ్లూ-కాడీ" గుర్తు గలవారు మాత్రమే కాంగ్రెసు నిలబెట్టిన అభ్యర్థులు" అని శ్రీ నరోత్తమరెడ్డి ఒక ప్రకటన చేశారు. ఇప్పుడు కాంగ్రెసునుంచి తాత్కాలికంగా తొలగించిన కాంగ్రెసువారి పేర్లు: శ్రీయుతులు కె. సత్యారెడ్డి, (గద్వాల), బి. అప్పన్న (మక్తాల్)టి. హెచ్.అమ్మన్న (మక్తాల) ఈగూరు చిన్నప్ప (మహబూబ్ నగరం), జగన్మోహనరెడ్డి (పరిణి), కృష్ణమూచారి (సంగారెడ్డి), పోమలింగం (మెదక్), రామారెడ్డి (దొమ్మట్), మల్లారెడ్డి (దొమ్మట్), భోమాజీ (దొమ్మట్), మాధవరావు (జూకల్), శ్రీనివాసరావు (బోధన్), గంగారెడ్డి (నిజామాబాదు) నరసింహులు (ఆర్మూరు), ఎస్. రామన్న (పిర్యాదు), బి. భీమయ్య (జగత్యాల) సి. హెచ్. రాజయ్య, (మెట్పల్లి), బి. రంగయ్య (జనగాం), సి. హెచ్. సుందరరామయ్య (దోర్నకల్లు), సి. వాసుదేవరెడ్డి (పరకాల), వెంకటరెడ్డి (చిన్నకందుకూరు), ఎస్. భద్రదేవ్ (నల్లగొండ) కె. నరసిరెడ్డి హుజూర్ నగరం.)

మధ్య భారత్‌లో 21 మంది తొలగింపు

ఇందోర్, ఫిబ్రవరి 11:మధ్యభారత్ ఎన్నికలలో, కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్నందును, 21 మంది కాంగ్రెసు వాదుల ప్రాథమిక సభ్యత్వాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు, మధ్య భారత్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించారు.

బీహార్ కాంగ్రెసునుండి 21 మంది తొలగింపు

పాట్నా, ఫిబ్రవరి 10: బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనందకుమార్‌సింగ్ కాంగ్రెసుసంస్థ నుండి 21 మందిని సస్పెండ్‌చేశారు. వీరు కాంగ్రెసు వ్యతిరేక చర్యలకు పూనుకొనడమే ఇందుకు కారణం. వీరిలో చాలామంది స్థానిక కాంగ్రెసు సంఘాల కార్యనిర్వాహక వర్గాల సభ్యులుగా ఉన్నారు.

స్టాలిన్ రద్దుచేసిన రాష్ట్రాల పునరుద్ధరణ

సుప్రీం సోవియట్ నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 11: 1944 లో స్టాలిన్ రద్దుచేసిన రెండు రాష్ట్రాలను, మరిరెండు ఉపరాష్ట్రాలను తిరిగి స్థాపించడానికి రష్యా సుప్రీం సోవియట్ (పార్లమెంటు) నిశ్చయించింది.

ఈరాష్ట్రాలు కాకసస్, ఓల్గాప్రాంతాలలో పుండే వి. జర్మన్‌లతో ఈ ప్రాంతాల ప్రజలు కలిసి పనిచేశారని ఆరోపించి, స్టాలిన్, 1944 లోఆ అందరిని సైబీరియాకు పంపించి, ఆరాష్ట్రాలను రద్దుచేశారు.

ఇప్పుడు సుప్రీంసోవియట్ ఆరాష్ట్రాలను తిరిగి స్థాపించడమే గాక, స్టాలిన్ ప్రవాసం పంపిన ప్రజలనందరిని తమ తమ రాష్ట్రాలకు చెరుకోడానికి అనుమతిస్తున్నది. అంతేగాక, వీటికి ఇతర రాష్ట్రాలకు అన్నింటికి న్యాయపరిపాలనలో అధికమైన అధికారాలను ఇవ్వడానికి గూడా పూనుకుంటున్నది. 1944 లో స్టాలిన్ రద్దుచేసినవి, ఇప్పుడు సుప్రీం సోవియట్ పునరుద్ధరించినది. రాష్ట్రాలు ఇవి: కబార్డినో-బాల్‌కేర్, చెచెన్‌స్కో ఇంగుష్ కాకమ్యిన్ రాష్ట్రాలు లేక గణరాజ్యాలు. ఇందులో మొదటి రెండు కాకసస్ ప్రాంతంలో వున్నాయి. చివరిది ఓల్గా ప్రాంతంలోది. ఇదిగాక కరాబాయ్ ఉపరాష్ట్రాన్ని గూడా ఉద్ధరించింది.

సుప్రీంసోవియట్ 1957 జనవరి 9 నాడే ఈవిషయమై ఉత్తర్వులు జారీ చేసింది. వాటిని నేడు సుప్రీం సోవియట్ ఆమోదించింది.

బ్రిటిష్ సేనల ఘోర కృత్యం

బాంబులతో ఒక గ్రామం విధ్వంసం

ఏడెన్, ఫిబ్రవరి 11: బ్రిటిష్ విమాన బలం నేడు ఏడెన్‌కు పశ్చిమంగా వున్న డాన్యుబా అనే అరబ్ గ్రామం మీద దాడిచేసి, దాన్ని నాశనం చేశాయి.

ఈ డాన్యుబా వాసులు బ్రిటిష్‌వారి మాట అంతగా వినకపోవడంతో, మీరు మామాట వింటారా, లేదా, అని బ్రిటిష్‌వారు ఒక శ్రీముఖాన్ని వారికి అందజేశారు. ఇది 48 గంటలశ్రీముఖం. ఆ 48 గంటలు అయిపోయిన అనంతరం బ్రిటిష్ విమానాలు ఈ పనిచేశాయి.

ఇప్పటికి రెండు సంవత్సరాల క్రిందట గూడా ఒకసారి బ్రిటిష్ వారు ఇంకో గ్రామాన్ని ఇట్లాగే నాశనం చేశారు.

ఏడెన్ బ్రిటిషు వారి రక్షణలో వుంటున్న రాజ్యం.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించు కొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
నిడుమోలు	కృష్ణా
కేసరకొండ	నల్లగొండ
గోకవరం	తూర్పుగోదావరి

మేనేజర్, ఆంధ్రపత్రిక.

వేలము నోటీసు

తి. 22-2-57 సా. 2 గం.లకు క్రింద పంతకము చేసినవారివల్ల దరువ అయిట ములు బహిరంగముగా వేలం వేయ బడును. పాడిదలచినవారు వివరములు ఆఫీసులో తెలుసుకు నేది.

(1) బీన్స్ మార్కెట్టు (2) డైలీ మార్కెట్టు (3) కరేగాలు (4) స్ట్రీటు రబ్బిషు (5) నెట్ల ఇలపాయం.

(సం) జె. శోభనాద్రిరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అవనిగడ్డ పంచాయితీ. (కృష్ణ జిల్లా)

నంద్యాల ఆరోగ్యశాఖ ప్రకటన

మహాశివరాత్రి - శ్రీశైలము

27-2-57 తేదిని జరుగు మహాశివ రాత్రి యాత్రకు నంద్యాల మీదుగా ప్రయాణముచేసి శ్రీశైలం మహానంది యాత్రలకువెళ్లు యాత్రికులకు తెలియ జేయడమేమనగా :-

కలరా రాకుండా నూదిముందు వారి వూళ్ళలో హెల్తు లేక మెడికల్ డిపార్టుమెంటు వారిచే ముందుగా వేయించు కొని అట్లు వేయించుకొన్నట్లు సర్టిఫికేట్లు పొంది అధికారులు అడిగిన చోట్లలో అవి చూపవలయును.

ఆలాగున సర్టిఫికేట్లు రాను పోను ప్రయాణములో చూపనివారికి నంద్యాల ఆరోగ్యశాఖవారు కలరా రాకుండా నూదిమందు వుచితంగా వేయుదురు.

డాక్టరు కె. వెంకోబరావు, మునిసిపల్ హెల్తు ఆఫీసరు, నంద్యాల, నంద్యాల, 5-2-57.

టెండరు నోటీసు

1957-58 సంలకు ప్రభుత్వ పాల (Dairy) ఉత్పత్తి కేంద్రం, విశాఖపట్నంకు-పశువుల ఆహార పదార్థాల సప్లయి

1957 ఏప్రిల్ 1వ తేదీనుండి ప్రారంభమయే సంవత్సరంనకు పశువుల ఆహార పదార్థాల సప్లయికి 15-3-1957 మ. 2 గంటలవరకూ సూపరింటెండెంటు, గవర్నమెంటు డయిరీ ఫారం, హనుమంతవాక (బి. ఓ.) విశాఖపట్నం-4, విశాఖపట్నం జిల్లా, వారు సీలువేసిన టెండర్లు కోరుతున్నారు. వస్తువుల షెడ్యూల్ తో టెండరు పరతులు, రెండు ఫారముల సెట్టు 1 కి రు. 5-1-8 చెల్లించి సూపరింటెండెంటువారినుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. ఫారములు యితరులకు మార్చబడవు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు డయిరీ ఫారమ్, విశాఖపట్నం.

టెండరు నోటీసు

ప్రభుత్వ పశుగణాభివృద్ధి క్షేత్రం, చింతలదేవికి 1-4-1957 నుండి ప్రారంభించి, 31-3-1958 వరకూ, అనగా 12 నెలలుపాటు గోధుమపొట్టు, తవుడు వేరుశెనగపిండి, పత్తిగింజలు, ఉలవలు, సెనగపొట్టు, మామూలు ఉప్పు వగైరా పశువుల ఆహారపదార్థాల సప్లయికి 20-3-'57 మ. 3 గం॥ల వరకూ సీలు టెండర్లు సూపరింటెండెంటు, గవర్నమెంటు లైవ్ స్టాక్ ఫారం, చింతలదేవి పి. ఓ. కావలి తాలుకా, నెల్లూరు జిల్లావారికే కోరబడుచున్నవి.

రెండుఫారముల సెట్టు 1కి రు. 5-1-3 చెల్లించి, సూపరింటెండెంటు, గవర్నమెంటు లైవ్ స్టాకు ఫారం, చింతలదేవి, కావలి తాలూకా, నెల్లూరుజిల్లా వారినుండి వస్తువుల షెడ్యూలులో టెండరు పరతులు, టెండరు ఫారాలు పొందవచ్చును. టెండరు ఫారములు మార్చబడవు. టెండరుదారులు టెండరు చేసే వస్తువుల విషయంలో అవసరమైనప్పుడు లైసెన్సు కలిగిఉండాలి.

సూపరింటెండెంటు, గవర్నమెంటు లైవ్ స్టాక్ ఫారం, చింతలదేవి, కావలి(పి.ఓ.) నెల్లూరుజిల్లా.

టెండరు నోటీసు

ప్రభుత్వ పశుగణాభివృద్ధి క్షేత్రం-లాం గుంటూరుకు 1957-58 సంలకు పశువుల ఆహార పదార్థాల సప్లయికి టెండరు.

ప్రభుత్వ పశుగణాభివృద్ధి క్షేత్రం, లాం గుంటూరుకు 1957 ఏప్రిల్ 1-వ తేదీనుండి ప్రారంభించి, 1958 మార్చి 31-వ తారీఖువరకూ అనగా 12 నెలలు పాటు గోధుమ పొట్టు, తవుడు, వేరుశెనగపిండి, పత్తిగింజలు, ఉలవలు, సెనగపొట్టు, వలగగొట్టబడిన సెనగలు, రాగులు, ఉప్పు వగైరాలవంటి పశువుల ఆహార పదార్థాల సప్లయి చేయుటకు 18-3-1957 మ. 2 గం॥ల వరకూ సీలు టెండర్లు సూపరింటెండెంటు, గవర్నమెంటు లైవ్ స్టాక్ ఫారం, లాం, గుంటూరు వారిచే కోరబడుచున్నవి.

ఫారముల సెట్టుకు రు 5-1-3 చెల్లించిన, సూపరింటెండెంటు, గవర్నమెంటు లైవ్ స్టాకు ఫారం, లాం ఫారం గుంటూరు, వారి ఆఫీసునుండి వస్తువుల షెడ్యూలులో టెండరు పరతులు, టెండరు ఫారాలు పొందవచ్చును. టెండరు ఫారములు మార్చబడవు. టెండరు దారులు తాము దరఖాస్తుచేసే వస్తువుల విషయంలో లైసెన్సుపొందియుండవలెను.

సూపరింటెండెంటు, గవర్నమెంటు లైవ్ స్టాక్ ఫారం, లాం పి. ఓ. గుంటూరు.

చెవిటివారికి శుభవార్త

మా గ్రామ సాధన సహకారుడగు శ్రీ కె. ఆర్. రాజగోపాలన్ ఈ దినువ వివరించిన ప్రదేశములకు ఆయా తేదీలలో విచ్చేయుదురు. వారిని కలుసుకొనండి. వారు ఆడియోమీటరు, నరియు పలువిధములైన వినబడు పరికరములతో విచ్చేసి మీయుల్లలను పరీక్షించి మీకు వినబడు పరికరము యిచ్చెదరు.

ఏలూరు: వసంతమహాల్, 1957 ఫిబ్రవరి 15, 16 తేదీలు.

బెజవాడ-సల్కం హోటల్, గాంధీ నగర్, 1957 ఫిబ్రవరి 17, 18 తేదీలు

గుంటూరు-ఉడిపి శ్రీ కృష్ణా భవన్, గ్రేట్‌రోడ్, 1957 ఫిబ్రవరి 19, 20 తేదీలు.

నెల్లూరు-నేషనల్ లాడ్జి, బోర్డింగ్ & లాడ్జింగ్, గ్రాండ్ ట్రంక్ రోడ్, 1957 ఫిబ్రవరి 21, 22 తేదీలు.

MODERN RADIO COMPANY: MADRAS-10.

1957 మార్చి S. S. L. C.

తెలుగు గ్యారంటీ టెస్టు పేపర్లు

నెల 0-12-0, పోస్టేజి 0-10-0 అదనము 5 ప్రతులు పోస్టేజి సహా రు. 4-8-0

అన్ని షాపులలో దొరకును. లేక గ్రంథకర్త. బులుసు సీతారామశాస్త్రి, 22/234, రాజమండ్రి.

ప్రకటన

1. చిత్తూరుజిల్లా కుప్పం పంచాయతీకి చెందిన వారపుసంత, పశువులసంత, దినసరి మార్కెట్టు, మాంసపుమార్కెట్టు, బస్టాండులలో 1957-58 సంలనకు సుంకములు వసూలుచేయు హక్కును, మార్కెట్టు స్టాల్సులందు అంగళ్ళు నడుపుకొను హక్కును కుప్పం పంచాయతీ కార్యాలయమువద్ద 6-3-57 తేది మధ్యాహ్నము 2 ఘంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

2. కుప్పం పంచాయతీ చెత్త కుప్పబండ్లకు మూడు ఎద్దులను కంట్రాక్టు పద్ధతిపైన 1957-58 వ సంలనకు సరఫరా చేయుటకు 7-3-57 వ తేదీ సాయంత్రం 4 గం॥ల వరకు ఈ క్రింద సంతకము చేసిన వారిచే టెండర్లు అందుకొనబడును.

(sd) A. రాజగోపాల్, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు పంచాయతి ఆఫీసు, 11-2-57.

వివాహ మహోత్సవాహ్వానం

తెనాలి తాలూకా యడ్లపల్లి గ్రామంలో 17-2-57 వ తేదీ ఆదివారం రాత్రి తెల్లవారుజామున గం. 3-37 నిలకు హస్తా నక్షత్రయుక్త ధనుర్లగ్నమందు నాపుత్రుడు చి॥ శివనగంగాధర చంద్రమౌళీశ్వరరావుకు, యడ్లపల్లి వాస్తవ్య శ్రీ అలపర్తి వెంకటామయ్య (గ్రామాధికారి) శాస్త్రిగారి జ్యేష్ఠపుత్రిక చి॥ సౌ॥ శ్యామసుందరిదేవిని ఇచ్చి యడ్లపల్లిలో వారి స్వగృహమందు వివాహమహోత్సవము జరుప పెద్దలు సుముహూర్తము నిశ్చయించినారు గాన, బంధు మిత్రులందరూ యిదే ఆహ్వానముగా భావించి (పలుప్రాంతాలకు రాజాలని కారణాన) తమ బంధుమిత్ర సమేతముగా విచ్చేసి, వధూవరుల నాశీర్వదింప ప్రార్థన.

యడ్లపల్లి, 9-2-57. } ఇట్లు, దాసరి లింగయ్య చౌదరి.

భీమవరం మునిసిపాలిటీ నోటీసు

భీమవరం పురపాలక సంఘంతాలూకా యీ దిగువ సంతలు బస్ స్టాండులు, బండ్లగేటులు, స్లాటరు హౌసు వగైరాలలో 1-4-57 తేదీనుండి 31-3-58 తేదీ ఆఖరువరకు రుసుములు వసూలు చేసుకొను హక్కును 18-2-57 తేదీ సోమవారంనుండి పురపాలక సంఘ కార్యాలయమువద్ద ఉదయం 11 గం॥ల నుండి, కనిష్ఠమనదుగారిచేగాని, వారిచే అధికార మీయబడినవారిచేగాని వేలం వేయబడును. అని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

	చెల్లించవలసిన ధరావతు
1. బుధవారం సంత	రు. 1000
2. ఆదివారం సంత	రు. 200
3. రోజువారీ సంత	రు. 200
4. బండ్ల గేటు	రు. 200
5. బస్ స్టాండు	రు. 200
6. స్లాటరు హౌస్	రు. 100

నోటిఫికేషను కాపీలు దరఖాస్తుపై పొందవచ్చును.

తిమ్మనీడి సత్యనారాయణ, కనిష్ఠమనదు, భీమవరం, 6-2-57.

వైఖానస పంచరాత్ర ఆగమ పరీక్షలు 1957.

1957 సంవత్సరమునకు వార్షిక వైఖానస పాంచరాత్ర ఆగమ పరీక్షలను శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కాలేజి తిరుపతివారు, తిరుచిరి, మునిరి, విజయవాడ కేంద్రములలో ప్రవేశ, వర, ప్రవరలకు పరీక్షలు జరుపుదురు.

ఒక కేంద్రములో తగినంతమంది అభ్యర్థులున్నప్పుడే అచ్చట పరీక్షలు జరుపబడును. పరీక్షలు ఏప్రిలు మూడవ వారములో జరుపబడును. తేదీలు దరఖాస్తుదారులకు తెలియపరచబడును. ఒక పులి ఇద్దరు మనుషులను పంపింది. ఈ పులిని చంపిన వారికి రు 25 బహుమతి ఇస్తానని ప్రభుత్వం ప్రకటించింది కాక్కు చెదరకుండా పులి శరీరాన్ని ప్రభుత్వానికి ఒప్పచెప్పాలి. పులిని చంపే నాడీనుంచి మూడు నెలల్లోగా ముసెవరూ పులిబాత పడలేదనీ, ఆ ప్రాంతంలో పులి సంచారమే మీ తేదనీ ఋజువయితేనే ప్రభుత్వం ఈ బహుమతిని ఇస్తుంది.

ఈ ఏడు రబ్బరు వాడకం

15 లక్షల టన్నుల దాకా పెరిగే అవకాశం

మద్రాసు, ఫిబ్రవరి 10: గుడ్ ఇయర్ టైర్ అండ్ రబ్బరు కంపెనీ అధ్యక్షుడు ఇ. జె. థామస్ ఇటీవలే లోని అక్రాన్ నుంచి యిలా వ్రాస్తున్నారు.

1957 సంవత్సరంలో రబ్బరు పరిశ్రమాభివృద్ధి గురించి తెలియటానికి రెండు మంచి అవకాశాలు ఉన్నాయి.

మొదటిది ఉత్పత్తి అయిన టైర్ల సంఖ్య అనవచ్చును. రెండో ప్రపంచ మహాయుద్ధానికిపూర్వం 1940 సంవత్సరమున 60,000,000 టైర్లు తయారైనయి. 1956 లో ఉత్పత్తి ప్రమాణం 104,000,000 టైర్లు దాటింది.

ఈ 1957 సంలలో పరిశ్రమ యందని ఉత్పత్తి 11,000,000 టైర్లు కావచ్చని అంచనా కలదు. పైసంఖ్యలో మార్కెటు వ్యాపారానికి కావలసిన కొత్త సరుకుకు ఎక్కువగా గిరాకి కలగడమే గాక కొత్తబండ్లకు అమర్చటానికి కావలసిన అసంఖ్యాకమైన టైర్లుకూడా ఉన్నవి. 1957 సంవత్సరంలో 65,00,000 మోటారు బండ్లు 12,00,000 ట్రక్కుల ఉత్పత్తిని ఆధారం చేసుకొని యీ పథకం ఉద్దేశించడమైనది. ఇప్పటి ఉత్పత్తిలో చుట్టుకొలత ఎక్కువగా ఉండే మధ్యకొలత తక్కువగా ఉండే టైర్ల నిర్మాణం, లోభాగంలో ట్యూబులు వేయవలసిన అవసం లేనట్టివి, తయారు అవుతున్నయి. ఈ టైర్ల ఉత్పత్తికి కృత్రిమ రబ్బరు సహా ఎక్కువగా వాడకం జరుగుతోంది. టైర్ల తయారీలో నూలు నుంచి రయాన్, ఆ తరువాత యిపుడు నైలాన్ ఉపయోగం ఎక్కువై భద్రమైన మేలిరకాల టైర్లు సిద్ధం చేస్తున్నారు.

ఈ పరిశ్రమాభివృద్ధికి రెండవ అవాలు యేమనగా సాలులో జరిగే రబ్బరు వాడకం గరిష్ఠప్రమాణంఅనాలి. టైర్ల ఉత్పత్తికేగాక యితర పారిశ్రామిక రబ్బరు సామాన్లు, రబ్బరుపోత వస్తువులు, నేలపై పరచటానికి చాపలు వంటి వస్తువుల నిర్మాణాలకు విశేషం రబ్బరు వినియోగం అవుతోంది.

మోటారు నిర్మాణంలో యిపుడు టైర్ల తయారీకి ఎంత రబ్బరు ఉపయోగపడుతున్నదో యితర భాగాల నిర్మాణానికి కూడా విశేషంగా రబ్బరు వినియోగం అవుతున్నది. 1940 సంవత్సరంలో 652000 టన్నులవరకు పూర్తిగా అసలు రబ్బరు వినియోగమైనది. 1956 లో 1435000 టన్నులు అందులో 60 పాళ్లు కృత్రిమ రబ్బరు 40 పాళ్లుమాత్రం అసలు రబ్బరు వాడడం జరిగింది. 1957 సం॥లో 1510000 టన్నుల వరకు దానిలో 62 పాళ్లు కృత్రిమ సరుకు, 38 పాళ్లు అసలు రబ్బరు వినియోగం అవుతుందని అనుకుంటున్నారు.

ఈ దేశంలో కృత్రిమ రబ్బరు తయారుచేసే కర్మాగారాల ఉత్పత్తి ప్రమాణాలను విశేషంగా పెంచటానికి కృషి సాగుతోంది. తత్ఫలితంగా సాలుకు 1700000 టన్నుల వరకు అన్నిరకాల కృత్రిమ రబ్బరు తయారుఅయ్యే అవకాశం ఉంటుంది. అన్నివిధాల ఉపయోగాలకు కావలసినంత కృత్రిమ రబ్బరు, అసలు రబ్బరు నిలుకడైన ధరలకు విశేషంగా లభిస్తుంది. అసలు రబ్బరు యిదివరకు యేవిధంగా అన్నిరకాల ప్రయోజనాలకు ఉపయోగపడుతూ, వచ్చిందో నూతన కృత్రిమ రబ్బరు సహా సరిసమానంగా లేదా కొంత వరకు ఎక్కువగా కూడా ఆ పనులకు ఉపయోగపడునని అనవచ్చును.

రబ్బరు పరిశ్రమ యిదివరకు పుల్లి ముఖ్యంగా టైర్ల ఉత్పత్తికేగాక ప్రస్తుతం అనేక యితర వస్తువులకు సైమానిక రసాయినిక, విద్యుత్ ఉపయోగాలకు, విశేషంగా ఉపయోగపడుతోంది. జాతీయ రహదారుల అభివృద్ధి పథకం బాగా సాగేకొద్దీ మోటారు బండ్ల సంఖ్య విశేషంగా పెరిగి తద్వారా రబ్బరు వినియోగం కూడా పెరిగే అవకాశం ఉన్నది.

సుల్తానాబాదుతాలూకాలో బెబ్బులి వధ

హైదరాబాదు, ఫిబ్రవరి 11: బ్రహ్మణపల్లి రేంజిలోని అప్పనపేట, రంగాపురం, తక్కెళ్ళపల్లి (సుల్తానాబాదు తాలూకా) గ్రామాల చేరువలో ఒక పులి ఇద్దరు మనుషులను చంపింది. ఈ పులిని చంపిన వారికి రు 25 బహుమతి ఇస్తానని ప్రభుత్వం ప్రకటించింది కాక్కు చెదరకుండా పులి శరీరాన్ని ప్రభుత్వానికి ఒప్ప చెప్పాలి. పులిని చంపే నాడీనుంచి మూడు నెలల్లోగా ముసెవరూ పులిబాత పడలేదనీ, ఆ ప్రాంతంలో పులి సంచారమే మీ తేదనీ ఋజువయితేనే ప్రభుత్వం ఈ బహుమతిని ఇస్తుంది.

ఆంధ్రలో పాకిస్తాన్ శరణార్థుల పునరావాసం

సర్కార్ జిల్లాలలో తూర్పున కొంత భూమి కేటాయింపు

కలకత్తా, ఫిబ్రవరి 10: తూర్పుపాకిస్తాన్ కాందిశీకులకు పునరావాసం కల్పించే నిమిత్తం రాష్ట్ర పునర్నిర్మాణానికి ముందు ఉన్న ఆంధ్ర, హైదరాబాద్, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలోని 80 వేల చతురపుమైళ్ళ ఏకఖండాన్ని భారత ప్రభుత్వం స్వాధీనం చేసికొంటుంది. ఈ ప్రాంతంలో సర్కార్ జిల్లాలతూర్పుభాగాలు హైదరాబాదులోని తూర్పు, నైరృతిభాగాలు చేరతాయి.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు వసతుల ఏర్పాటుకు ఇంతే విస్తీర్ణమైన ప్రదేశాన్ని ఇంతవరకూ స్వాధీనంచేసికోలేదు. త్వరలోనే ఈ భూమిని సర్వే చేస్తారు. ఈ పునరావాస కార్యక్రమం మొదటిదశలో పదికోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఆంధ్రలోనిసర్కార్ జిల్లాల తూర్పుభాగాలు, హైదరాబాదు తూర్పు,నైరృతి భాగాలు, మధ్యప్రదేశ్‌లోనిబస్తర్ రాష్ట్రం, ఒరిస్సాలోని జయపూర్ జమీందారీ ప్రాంతాలు ఇందులో చేరతాయి.

ఈ కార్యక్రమ నిర్వహణకు విపులమైన పథకాన్ని రూపొందించడానికి కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీహెచ్. యం. పటేల్ అధ్యక్షుడుగాను, ప్రణాళికా సంఘం, వ్యవసాయ, పునరావాస, కేబినెట్ శాఖ ప్రతినిధులతో ఒక సంఘాన్నికూడా నియమించారు.

మద్రాసులో చేనేత వారికి గృహవసతి

మూడువాడల నిర్మాణానికి కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: మద్రాసు రాష్ట్రంలో చేనేతపనివారి నిమిత్తం యిండ్లనిర్మాణానికి మరి మూడు కాలనీలను స్థాపించేందుకు పథకాలను భారతప్రభుత్వం ఆమోదించింది.

సహకారపద్ధతిని నిర్మాణం కాగల యీ కాలనీలలో ఉండేయిండ్లు చేనేత పనివారి నివాసములుగా కాకుండా కర్మాగారములుగా కూడా ఉపయోగించుకొంటారు. ఈ కాలనీలలో అందరికీ సమానంగా ఉపయోగపడటానికి రంగులఅద్దకం, బట్టలు తీర్చిదిద్దే పరికరాలు మొదలైనవి ఏర్పాటు చేస్తారు. కాలనీల నిర్వహణ బాధ్యతే వహించే సహకార సంఘాలవారు చేనేతవారికి నూలుసరఫరాచేయడం తయారైనబట్టలను విక్రయించడం చేస్తారు.

ఈ కాలనీలలో యిండ్లు ఒక్కొక్కటి రూ. 3600 ఖర్చుతో నిర్మిస్తారు. అందులో మూడోవంతు ఉచితగ్రాంటుగాను తతిమ్మసొమ్ము దీర్ఘకాల ఋణముగాను 25 యేండ్లలో చెల్లించేందుకు వీలుగాయిస్తారు. మంచినీరుమురుగు కాలువ మొదలైనవి ఏర్పాటుచేసతులనిమిత్తరు 235000 వరకుఋణాలుయివ్వటానికి ప్రభుత్వం అనుమతించి ఉన్నది.

పై మూడు గృహనిర్మాణ పథకాలలో రెండు కాలనీలు తిరునల్వేలిజిల్లా కల్లడకుర్చిలో వందయిండ్లు, సేలంజిల్లా ధర్మపురిలో మరోవంద యిండ్లు కడతారు. మూడవపథకం క్రింద చెంగల్పట్టుజిల్లా సైదాపేటలో 60 యిండ్లు నిర్మిస్తారు.

తుపాను బాధితులకు గృహవసతి

రామకృష్ణమిషన్ సహాయం

తంజావూరు, ఫిబ్రవరి 10: తంజావూరు జిల్లాలో తుపానువల్ల విశేషంగా దెబ్బతిన్నటువంటి ప్రాంతమైన వేదారణ్యంలో రామకృష్ణమిషన్ హరిజనులకుగాను నిర్మించిన 128 యిండ్లను మద్రాసు గవర్నరు శ్రీ ఏ. జే. జాన్ యీ దినం హరిజనులకు నివాసానికి ఒప్పచెప్పారు.

1955 సం. నవంబరులో మద్రాసు రాష్ట్రమందు తంజావూరు, తిరుచినాపల్లి, రామ్నాడు జిల్లాలలో సంభవించిన తుపాను మూలమున 496 జనులు 90,000 పశువులు మరణించడం లక్షలపైగా గుడిసెలు నష్టం కావడం తటస్థించింది. తుపానువల్ల నిరాశ్రయులైన నిరుపేదలకు తిరిగి యిండ్లను కట్టియివ్వటానికి రామకృష్ణమిషన్ 1½ లక్షల రూపాయలను ప్రత్యేకించినది. ఈ మిషనువారు వేదారణ్యంలో కట్టదలచిన 200 యిండ్లలో 128 యిండ్లు పూర్తి అయినవి.

రామకృష్ణమిషన్ అధ్యక్షుడు స్వామి కైలాసానంద యీ 128 ఇండ్లను మద్రాసు ప్రభుత్వానికి దత్తంచేశారు. ప్రభుత్వం తిరిపున యీ గృహాలను స్వీకరించిన మద్రాసు గవర్నరు వారిని మరి జనులు నివసించేందుకు ఒప్పచెబుతూ తుపాను బాధితులకు సహాయపడటానికి రామకృష్ణమిషను చేసిన సేవను విశేషంగా ప్రశంసించారు.

అవామీలీగ్ తీర్మానం పాతదే

తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి ప్రకటన

ఢాక్కా, ఫిబ్ర 10: మొన్న కొత్తగా ఏర్పడిన అవామీలీగ్ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ప్రత్యేక తీర్మానం ఏమీ చేయలేదనీ, పాకిస్తాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం పైనిక కూటాలలో చేరికలను ఖండిస్తూ స్వతంత్ర విధానం అవలంబించాలని క్రిందటి సంవత్సరం మే 20 న చేసిన తీర్మానాన్నే ఈ సమావేశంలో సమర్థిస్తూ తీర్మానించారనీ తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ అతావూర్ రహమాన్‌ఖాన్ తెలిపారు.

ఈ విషయమై వచ్చిన వివాదాలను ప్రస్తావించి, పాకిస్తాన్ పత్రికలు తప్పుడు వ్రాతలను ఆయన ఖండించారు. విదేశాంగ విధానాన్ని గురించి, తీర్మానోల్లంఘనలపై క్రమశిక్షణ చర్య తీసికొనేఅధికారాన్ని మౌలానా భాషానీకియడం గురించి వివాదం రేగెగింది. ఈ రెండు పనులూ జరిగాయని ఢక్కాలోని ఐదు వార్తా పత్రికలూ ప్రచురించాయి. కాని తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి ఇలాంటి తీర్మానాలేమీ జరగలేదన్నారు. ఇజ్జతుగా ప్రధాని సుహ్రావర్దీ కూడా అన్నారు. పైగా తనకు ఆ సమావేశంలో నూటికి 98 మంది అనుకూలంగా ఉన్నారట. తనపై విశ్వాసతీర్మానాన్ని కూడా ఆమోదించారట.

ఈ వివాదం ఎలా వచ్చిందీ శ్రీ రహమాన్‌ఖాన్ వివరించారు. ఈసమావేశం ముగియగానే అవామీలీగ్ అధ్యక్షుడు మౌలానాభాషానీ పత్రికా ప్రతినిధులను పిలిచి ఇలా చెప్పారన్నారు. పాకిస్తాన్ విదేశాంగ విధానాన్నీ, సైనిక కూటాలలో చేరికనూ ఖండిస్తూ, స్వతంత్ర తటస్థ విధానాన్ని అవలంబించాలన్న 1956 మే 20 తీర్మానాన్ని సమర్థిస్తూ అధ్యక్ష పీఠం నుండి తాను ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టానని శ్రీ భాషానీ చెప్పారట. పైగా ఆయన పత్రికా ప్రతినిధులకు చెప్పిన విషయాన్ని కొంగలీలో వ్రాసుకొని, సంతకంచేసి వుంచుకొన్నారటకూడా. అంతే కాని పాకిస్తాన్ విదేశాంగ విధానాన్ని ఖండిస్తూ వేరే తీర్మానం ఏమీ చేయలేదట. పైగా ఇదివరకటి తీర్మానానికి ఎలాంటి సవరణలూ లేకుండా ఆమోదించారన్నారు.

ఐతే ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ తీర్మానం చేయడానికీ, ఇదివరకు చెసిన అలాంటి తీర్మానాన్ని మరొకమారు ఆమోదించడానికి తేడా ఏమిటో మరి!

శ్రీ భాషానీకి ఆయన ఇష్టం వచ్చినప్పుడు ఇతరులను ఆదేశించే అధికారం ఇస్తూ కూడా ఏమీ తీర్మానించలేదన్నారు. అవామీలీగ్ అధ్యక్షుడుగా ఆయన అధికారాన్ని చెలాయించవచ్చుననీ, ఇందుకు ప్రత్యేకం తీర్మానం అవసరంలేదనీ ఆయన అన్నారు.

భారత కాశ్మీరీ బంధం అభేద్యం

బక్షి స్పష్టీకరణ

జమ్ము, ఫిబ్రవరి 10: భారతదేశం, కాశ్మీర్ల మధ్య ఇప్పుడువున్న సంబంధాన్ని ప్రపంచంలో ఎవ్వరూ ఏమి చెయ్యలేరని, ఆ సంబంధాన్ని విడదీయడం అసాధ్యం అని కాశ్మీర్ ప్రధాని బక్షిగులాం మహ్మద్ నేడు ఇచ్చట విశదం చేశారు.

ఐరోపా కాశ్మీరీ సంఘం తీర్మానం

లండన్, ఫిబ్ర 10: భారతదేశంతో తమ భాగస్వామ్యాన్ని ముక్తి పెట్టుకొనే విషయంలో కాశ్మీరీ ప్రజ అనుమానంతో వూగులాడింది ఎప్పుడూ లేదని, ఐరోపా కాశ్మీరీ సంఘంవారు ఒక తీర్మానంలో విశదం చేశారు.

చైనాలో పిల్లల ఉడుపులకు రేషనింగ్

పెకింగ్, ఫిబ్రవరి 10: పిల్లల ఉడుపులు, దుప్పటులు, చిన్నచిన్నవస్త్రాలకు యివాళనుంచి రేషనింగు అనులు జరుపుతుందని చైనాప్రభుత్వం ప్రకటించింది. ఇందుకుపూర్వం కిటికీ రేషనింగునుంచి మినహాయించటం జరిగింది.

ప్రభుత్వం యీనిర్ణయం ఎలాంటి కారణాన్ని చేర్కొనలేదు. ప్రజలు, అధికంగా నూలు తయారు చేస్తున్న ప్రభుత్వ నిబంధనని పూర్తిగా రద్దుచేయాలనీ, ప్రస్తుతం వస్త్ర అమ్మకాలు జరిగినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

క్రీడారంగం

ఫుట్‌బాల్ పోటీ

హైదరాబాదు పోలీసు జట్టు విజయం

మద్రాసు, ఫిబ్రవరి 11: కోలారు నుంచి వచ్చిన జాతీయ ఫుట్ బాల్ క్లబ్ జట్టుపై హైదరాబాదు పోలీసుజట్టు ఒక గోలుచేసి గెలుపు సాధించింది.

రంజీట్రాఫీలో బెంగాల్ గెలుపు

కలకత్తా, ఫిబ్రవరి 11: రంజీట్రాఫీ క్రికెట్ టోర్నమెంటులో పోటీలలో ఈరోజుతో సెమీఫైనల్స్‌లో బెంగాల్ జట్టు బీహారును ఇన్నింగ్సు, 149 పరుగులతో వోడించింది.

నార్త్‌జోన్ ఫైనల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: రంజీట్రాఫీ నార్త్‌జోన్ ఫైనల్స్‌లో ఢిల్లీ జట్టుపై జరిగే పోటీలో సైనికదళాల జట్టు రెండవ ఇన్నింగ్సులో 5 వికెట్లనష్టానికి 137 పరుగులు చేసింది. అంతకు ముందు మొదటి ఇన్నింగ్సులో 221 పరుగులకు ఢిల్లీ క్రికెట్ జట్టు అంతా ఔట్ అయ్యారు.

వెస్ట్‌జోన్ గెలుపు

నాగపూరు, ఫిబ్రవరి 11: అఖిల భారత పాఠశాలల క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలో వెస్ట్ బీహార్ ట్రాఫీని వెస్ట్‌జోన్ జట్టు సాధించింది. ఈ జట్టు ఇలా గెలవడం వరుసగా విదవసంవత్సరం.

ఆసియా టెన్నిస్ పోటీల ఫలితాలు

కొలంబో, ఫిబ్రవరి 11: ఆసియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల మొదటిరోజు ఫలితాలిలా వున్నాయి.

పురుషుల సింగిల్స్: నీల్‌గిబ్సన్ (ఆస్ట్రేలియా) సింహళ ఆటగాడు కె. ఆరిచంద్రన్‌ను వోడించాడు. వారెన్ ఉడ్‌కాక్ (ఆస్ట్రేలియా) సింహళ ఆటగాడు పి. ఫిలిగంగను వోడించాడు.

చైనా ఆటగాడు చుచెన్‌హువా సింహళ ఆటగాడు జి. యన్. పెరీరాను వోడించాడు. మిగతా నలుగురు సింహళ ఆటగాండ్రు యన్. జి. బాప్టిస్ట్, యు. ఆర్. పెరీరా, ఇంగిల్‌టన్, పి. యస్. కుమార్, వరుసగా ఫిలిప్పైన్స్, బ్రిటన్, ఫిలిప్పైన్స్, భారతదేశం, ఆటగాండ్రు ఆంపన్, మైకేల్ జేవిస్, ఆర్. జేరో ఆర్. కె. బిల్మోరియాల చేతుల్లో వోడిపోయారు.

బెంగుళూరారు విజయం

కౌలాలంపూర్, ఫిబ్రవరి 11: సేథ్ నాగ్‌జీ అమర్సీ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటులో నేడు బెంగుళూరు 515 కమాండ్ వర్క్‌షాప్ జట్టు బొంబాయి తాతా స్పోర్ట్సుక్లబ్ జట్టును వోడించింది. బెంగుళూరు జట్టు 3 గోలులు చేసింది. బొంబాయి జట్టుకు 2 గోలులు మాత్రమే లభించాయి. పోటీ చాలా తీవ్రంగా జరిగింది. సమానఉజ్జీలుగానే కనుపించారు. రేపు బింఖాన్‌క్లబ్ జట్టుతో (కన్ననూరు) బెంగుళూరు జట్టు పోటీకి దిగుతుంది.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 12:

బంగారు వెండి నేటి మధ్యాహ్నం	
1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా	రు. 70-0-0
పెట్లాబంగారం తులం	రు. 109-2-0
నూస బంగారు	రు. 106-12-0
సీమవెండి తులం 100 కి రెడి	186-0-0
చిల్లర ధర	రు. 1-14-6
పేరుశనగ	
(551 పౌ॥ 1-8 ఎక్సుబోస్తా గిడ్డంగులు మెషిన్ సేల్సుటాక్స్‌తో సహా డెలివరీ	రు. 155-161
వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ బిలో 3% 500 పౌ.) రెడిచిల్లరధర	320
టెంకాయనూనె (37½ పౌనులు సేల్సుటాక్సు అదనం, అంబుమార్కు	రు. 30-12-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	31-8-9
రాజా	రు. 30-12-9
ఆముదం	
తిరుపత్తూరు (500 పౌ.)	రు. 375-0-0
సేలం 'లోటస్ స్వస్తిక్' బ్రాండు 37½ పౌ.	29-0-9
పంచదార	
సామర్లకోట (2 అండరు)	90-14-0-91-6-0

తాడేపల్లిగూడెంలో ధాన్యం బియ్యం ధరలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 10: ఈ వార

[illegible]వీడులో [illegible]శాల

[illegible] కాంగ్రెసు విజ్ఞప్తి

[illegible]పురం, ఫిబ్రవరి 9: ఇక్కడి [illegible] సాధక పాఠశాలను తన నిర్వ[illegible] ప్రభుత్వం తీసుకుని, ఈ [illegible]లోని విద్యార్థుల సౌకర్యార్థం [illegible] కళాశాలను ఏర్పాటు చేయించవల[illegible]సిందిగా ఈనెల 4 వ తేదీన ఇక్కడజరిగిన ఎన్నికల ప్రచారసభలలో విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుకు పట్టణ కాంగ్రెసు, తాలూకా కాంగ్రెసు సంఘాలు విజ్ఞప్తిచేసినవి.

శ్రీయుతులు మరుపిళ్ళచిట్టి, చదలవాడ పిచ్చయ్య, బి జయవాడ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థిని డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారలుకూడా మంత్రితో ఇక్కడికి వచ్చారు.

కాంగ్రెసుఅభ్యర్థుల విజయానికి కార్యకర్తలు ఇతోధికోత్సాహంతో కృషిచెయ్యాలని తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మంత్రి విజ్ఞప్తి చేశారు. సమావేశానికి శ్రీమరుపిళ్లిచిట్టి అధ్యక్షత వహించారు.

శాసన సభ్యుడు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు, డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారలు కూడా ప్రసంగించారు.

అటు తరువాత జరిగిన ఎన్నికల ప్రచారసభకు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో శ్రీ చివుకుల వెంకట సుబ్బావధానులు ప్రార్థన చేశారు. స్థానిక బహుళార్థ సాధక పాఠశాలను ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకునే ఏర్పాటు చేయించి, ఆనుపత్రి భవనానికి ప్రవేశద్వారగోడ కట్టించి, వైద్యులకు నివాస గృహాలను కట్టించే ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతూ మంత్రికి పట్టణ కాంగ్రెసు తరఫున శ్రీ పల్లిగాని గోపాలస్వామి సన్మానపత్రం సమర్పించారు.

తిరువూరు, నూజివీడు, నందిగామ, సుధీర తాలూకాలలోని విద్యార్థుల సౌకర్యానికి ఈ పట్టణంలో ఒక కళాశాలను ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతూ మంత్రికి తాలూకా కాంగ్రెసు తరఫున శ్రీ అక్కినేని అచ్యుతరామయ్య సన్మాన పత్రాన్ని సమర్పించారు.

సంస్కృత భాషను ప్రోత్సహించి, ఆంగ్ల విద్యా పండితులతో సమాన గౌరవ ప్రతిపత్తులను సంస్కృత పండితులకుకూడా ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతూ ఉపాధ్యాయ పండితపరిషత్తు తరఫున మంత్రికి శ్రీ చివుకుల వెంకట సుబ్బావధానులు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

ఆ తరువాత శ్రీ చదలవాడ పిచ్చయ్య ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ విధానాలను నిశితంగా విమర్శించారు. కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యుడు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు, ఈ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థిని డాక్టరు కొమర్రాజు అచ్చమాంబకూడా ప్రసంగించారు.

కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు ఇంకా శ్రద్ధగా పని చెయ్యాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనేక అభివృద్ధి పనులనుజరిపిస్తున్నందువల్ల ఉపాధ్యాయులూ, ఉద్యోగులు వంటివారి వేతనాలను ఎక్కువ చేయడానికి వీలులేకపోతున్నదికనుక కొంచెం ఓపిక పట్టడం అవసరమని మంత్రిసలహా చెప్పారు. వాణిజ్యం, పరిశ్రమలు అభివృద్ధి చెందితే నిరుద్యోగ సమస్య కొంతపరిష్కారమవుతుందని వివరించి కాంగ్రెసు అభ్యర్థిని డాక్టరు అచ్చమాంబను గెలిపించవలసిందిగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. శ్రీ గోపాలస్వామి వందన సమర్పణ చేశారు.

ప్రజాశక్తి జయప్రదం కావాలంటే

కాంగ్రెసు అధికారంలోకి రావాలని శ్రీ కృష్ణమాచారి

మధురై, ఫిబ్రవరి 10: ద్వితీయ రంజవర్ష ప్రజాశక్తి సమర్థంగా విజయపరంగాను నిర్వహించాలంటే కాంగ్రెస్ కేంద్రంలోను రాష్ట్రాలలోను ప్రభుత్వాధికారం వహించడం అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మధుర పౌరుల సభలో చెప్పారు.

దేశంలో పరిపాలనా భాధ్యత వహించి అడ్డంకులన్నీ అధిగమిస్తూ దేశాన్ని అభ్యుదయానికి నడపగల బలము శక్తి అన్ని రాజకీయపక్షాల కన్నా కాంగ్రెస్‌కు తప్ప వేటికి లేదని ఆయన అన్నారు.

శ్రీ కృష్ణమాచారి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌తో కలిసి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిన్నరాత్రి తిలక్ స్కూల్‌యందు జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రారంభించారు.

దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచి దేశప్రజలను వృద్ధిచేయాని కాంగ్రెస్ అభిలషిస్తుందని, యీ సంపద కొందరి చేతులో మాత్రమే ఉండకుండా ప్రజలందరికీ సమానంగా లభింప చేయాలని కూడా కాంగ్రెస్ తలుస్తున్నదని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

అందరి శ్రేయస్సు కోసమే పంచవర్షప్రణాళికలు

గుంటూరు ఎన్నికల సభలో కేంద్ర ఆర్థికమంత్రి వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 10: "దేశ ప్రజలందరి శ్రేయస్సు సాధించే నిమిత్తము పంచవర్ష ప్రణాళికలను తయారుచేసుకున్నాం. ప్రథమ ప్రణాళిక మూలముగా వ్యవసాయోత్పత్తి తీరి వ్యవసాయదారుల పరిస్థితి బాగుపడింది. ద్వితీయ ప్రణాళికవల్ల భారీ పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. పారిశ్రామికంగా 4వ శాతం అభివృద్ధి సాధించాలని ప్రణాళిక లక్ష్యం" అని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న సాయంకాలం గాంధీ ఉద్యానవనంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెల్పారు.

సభకు పదివేలకుపైగా ప్రజలు హాజరయ్యారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెనిగండ్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. గుంటూరు పత్తిపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా లోక్ సభకుపోటీచేస్తున్న శ్రీ కొత్తి రఘురామయ్య కూడా ప్రసంగించారు.

శ్రీ కృష్ణమాచారి తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు.

"స్వాతంత్ర్యం సిద్ధించటంతో కాంగ్రెసు పని తీరిపోలేదు. దేశాన్ని సౌభాగ్యవంతం చేయవలసిన బాధ్యతకూడా దానిమీదే ఉన్నదని విస్మరించరాదు. ఆకలితో అల్రాడించే పేద ప్రజలు కోట్లకొద్దీ ఉన్నారు. వారందరూ సుఖంగా, గౌరవంగా బ్రతికేటందుకు కాంగ్రెసు కృషి చెయ్యాలి."

"ఆదిలో శ్రీ నెహ్రూ దేశానికి కొక ప్రణాళిక రూపొందించారు. అయితే స్వాతంత్ర్యం లభించిన తరువాత కాందిశీకుల సమస్య, కాశ్మీర్ సమస్య, ఆహార సమస్య మొదలైన సమస్య లెన్నో ఎదుర్కొనవలసి వచ్చినందువల్ల ఆయన ఆ ప్రణాళికను అంతగా పట్టించుకోలేదు. ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా సామ్యవాద వ్యవస్థలు ఏర్పాటు చెయ్యటమే దానిలక్ష్యం. అన్ని సమస్యలను శ్రీ నెహ్రూ పార్టీదృక్పథంతోనే చూస్తాడని కొందరు విమర్శిస్తారు. అయినప్పటికి ఆయన జాతీయ నాయకుడని వారు కూడా అంగీకరిస్తారు. ప్రతిపక్షాలకు చెందిన వారే స్వయంగా ఈ విషయాన్ని అంగీకరిస్తున్నప్పుడు ఇక మనకు వారితో తగాదాయే లేదని చెప్పాలి.

"ప్రతి పక్షాలకు తగిన ప్రణాళికలే లేవు కొబట్టేవారిని విమర్శించటం కూడా అనవసరం. అమలు జరపలేని వాగ్దానాలు చెయ్యవలసినపని మనకు లేదు. ఎన్నికలు ఈ ఒక్కసారే జరుగుతే అమలు జరపగలిగినా, లేకపోయినా మనకు తోచిన విధంగా చెప్పవచ్చు. అల్లాకాక మరో ర సంవత్సరాలలో తిరిగి ఎన్నికలు జరుగుతాయి కొబట్టి అప్పుడు ప్రజలకు ముఖంచూపగలగాలి గదా!."

"కొన్ని దేశాలలో రెండు రాజకీయ పక్షాలతో ప్రజాస్వామ్యం ఉంటోంది. మరికొన్నిచోట్ల ఒకే ఒక పక్షం ప్రభుత్వాన్ని నిర్వహిస్తోంది. ప్రతిపక్షాలు లేండి ప్రజాస్వామ్యం జరగదని ఎన్నికలలో పోటీ చేస్తున్నామని చెప్పకునే వారు నిజంగా అధికారంలోకి వస్తే ఏకపక్ష నియంతృత్వం ఏర్పాటుచేస్తారు. వీరు పోటీ చేస్తున్నారుకదా యని కాంగ్రెసు తన విధానం మార్చుకోదు."

"కాంగ్రెసు ప్రభుత్వం వ్యాపార రంగానికి తగిన ప్రోత్సాహం ఇవ్వటంలేదని కొందరు విమర్శిస్తున్నారు. దేశ ఆర్థిక సౌధాన్ని పటిష్టం చెయ్యడానికి ప్రతి రంగంలోను కృషి చేసేందుకు అవకాశం స్వేచ్ఛా ఉండాలి. నిరుద్యోగం విషయంలో ప్రభుత్వం ఏమి చేసిందని కమ్యూనిస్టులు విమర్శిస్తారు. కాని వారు పరిష్కార మార్గం మాత్రం చూపరు."

"ప్రతి రాజకీయ పక్షం కూడా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాల సంగతి, ఉపాధ్యాయుల జీతాల సంగతి ఎత్తుతుంది. వారి జీతాలు ఎక్కువచేయవలసిన మాట నిజమే. అయితే ఉప్కడ్వాగ్దానాలు చేసి ప్రయోజనం మాత్రం ఉండదు. శ్రీ నెహ్రూ ఆయన అనుయాయులంతా కూడా తమభవిష్యత్తును ఈ ద్వితీయ ప్రణాళిక విజయంమీదనే ఒడ్డుతున్నారు."

"ఈ విషయాలన్నిటిని గమనించి మీరంతా కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించి ప్రణాళికలని నిర్వహణకు తగిన అవకాశం కలిగించాలి. శ్రీ రఘురామయ్య అన్నివిధాల సమర్థులైన అభ్యర్థి. ఆయనఅభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందని మీకు హృదయపూర్వకంగా విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ రఘురామయ్య శ్రీ కృష్ణమాచారికి కృతజ్ఞత తెల్పారు. శ్రీ ఎస్. నాగేశ్వరరావు వందనసమర్పణం చేశారు.

64 గాలన్ల సారా పోలీసుల స్వాధీనం

రాజమండ్రి, ఫిబ్రవరి 8: స్థానిక పద్మనిమేళ సేరాల పరిశోధనశాఖ పోలీసు సిబ్బంది నిన్న ఉదయం హుకుంపేట గ్రామ పోలీసులతో దాడి జరిపి, 16 డబ్బాలలో ఉన్న 64 గాలన్ల దొంగసారా పట్టుకొన్నారు. (స్వ. వి.)

'నా సభ్యత్వం రద్దు చేసే అధికారం లేదు'

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 11: ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ లో శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు సభ్యత్వం తాత్కాలికంగా రద్దుచేస్తూ పార్టీ అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి, కార్యదర్శి శ్రీ జి. పి. కొండయ్య ఇటీవల సంయుక్తంగా చేసిన ప్రకటన ఖండిస్తూ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ నరసింహారావు ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఇలా ఉన్నది: 'శ్రీయుతులు రామిరెడ్డి, కొండయ్య నా సభ్యత్వం తాత్కాలికంగా రద్దు చేశామంటూ చేసిన ప్రకటన నాకు ఆశ్చర్యం కలిగించినది. వారు ఆ విషయం నాకు ముందుగా తెలియపరచలేదు. వారు ప్రజాసోషలిస్టు పార్టీకి అధ్యక్ష కార్యదర్శులు కారు. నా సభ్యత్వం తాత్కాలికంగా రద్దు చేయడానికి వారికి అధికారమూ లేదు. గుంటూరు నియోజకవర్గంలో ఒక ఓటరుగా నేను శ్రీ కొత్తి రఘురామయ్య (కాంగ్రెసు అభ్యర్థి)ని బలపరచుతున్నందుకు వారు తొందరపడి అట్టి ప్రకటన చేయడానికి తగిన కారణం లేదు. పార్టీ విధానం అనుసరించి పార్టీ అభ్యర్థులు లేని ప్రదేశాలలో పార్టీ సభ్యులు పార్టీ చిహ్నంకాని, పార్టీ పతాకంకాని ఉపయోగించకుండా ఏ అభ్యర్థిని అయినా బలపరచవచ్చు. నేను లోగడ చేసిన ప్రకటన నా వ్యక్తిగతమైన హోదాలో చేశానుకాని, పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడుగాకాదు. అట్టి ప్రచారం చేస్తున్నందుకు ఆ ఇరువురిపైనా తగు చర్య జరుపుతున్నాను. గుంటూరు పట్టణ ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు నా వైఖరిని బలపరుస్తూ తీర్మానించారు." (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో కమ్యూనిస్టుల ప్రచారం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 10: ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీమతి వీరమాచనేని విమలాదేవికి విజయం చేకూర్చవలసిందని మొన్న రాత్రి శివాలయంవద్ద యేర్పాటు చేసిన బహిరంగసభలో విజ్ఞప్తి చేశారు. శ్రీమతి విమలాదేవి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను సమీక్షిస్తూ, ప్రభుత్వమునకు బలీయమైన ప్రతిపక్షం యుండవలసిన అవసరాలను వివరించారు. గత శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ బలీయమైన ప్రతిపక్షంగాయుండి, బయట ప్రజానీకం ద్వారా ఒత్తిడి చేయటం ద్వారా 'కౌలుదారీచట్టం' — బంజరుభూములు సమస్య-లకు సంబంధించిన చట్టాలు తేబడినవని వివరించారు. ప్రతిపక్షం బలమైనదిగా యుండి వ్యవహరించుటకు గాను కమ్యూనిస్టు అభ్యర్థిని గెలుపించాలని అన్నారు;—

కామ్రేడ్ యం. వి. యన్. కపర్దీ సభకు అధ్యక్షత వహించారు. తాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి ఇందుమూరి సుబ్బరాజు, యం. వి. యన్. కపర్దీగారలు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలిపించవలసిందని విజ్ఞప్తి చేస్తూ ప్రసంగించారు. తర్వాత బుర్రకథ చెప్పబడెను. (స్వ. వి.)

కాంగ్రెసు విధానాలపట్ల విశ్వాసం తెల్పండి

ఏలూరు, ఫిబ్రవరి 9: భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వైదేశిక, ఆంతరంగిక విధానాలపట్ల తమకు గల విశ్వాసాన్ని ప్రజలు వచ్చే ఎన్నికలలో వ్యక్తపరచగలరని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

సమావేశానికి సుమారు మూడువేల మంది హాజరయ్యారు. శ్రీ శిర్ల బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీగోపాలరెడ్డి చింతలపూడి తాలూకాలో ఎన్నికల ప్రచారం చేసే నిమిత్తం ప్రగడవరం, పెలగలపల్లి, ఎర్రంపల్లి, చేబర్లా, ఎర్రగుంటపల్లి, సీతానగరం, చింతలపూడి, ధర్మాజీగూడెం మొదలైన గ్రామాలలో పర్యటించి ఇక్కడకు వచ్చారు.

ఆయన తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: 19 కోట్లమంది ఓటర్లతో ఎన్నికలు జరిగే ప్రజాస్వామిక దేశం ప్రపంచంలో మరొకటిలేదు. ఈ ఎన్నికలలో కాంగ్రెసు గెలవటమనేది నిజానికి ఒక సమస్యకాదు. అయితే ఈ 19 కోట్లమంది ఓటర్లలో ఎంతమంది వోట్లు వేస్తారు, ఎంతమంది భారతీయులకు ప్రజాస్వామిక విధానాలపై శ్రద్ధాభక్తులున్నాయి, ఎంతమంది శ్రీ నెహ్రూ వైదేశిక, ఆంతరంగిక విధానాలను బలపరుస్తున్నారు, అనేవే ముఖ్యమైన ప్రశ్నలు. ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాలకోసం ప్రపంచదేశాలన్నీకూడా ఆత్రుతతో నిరీక్షిస్తున్నాయి."

"దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పాటై అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపాయి. ఈనాటి ప్రతిపక్షాలకు నిర్దిష్ట ప్రణాళికలుగానీ, విధానాలుగానీ ఏమీ లేవు. ఒకవేళ ఉన్నా అవి ఎవ్వరికీ తెలియవు. ప్రతిపక్షాలకు తెలిసిందల్లా కాంగ్రెసు సాధించినఅభివృద్ధిని బుద్ధిపూర్వకంగా వదలివేసివేయనివి చెప్పకుంటూ విమర్శించటం మాత్రమే. ఈలాంటి ప్రతిపక్షాలచేతులలో దేశభవిష్యత్తు ఉండటం ఏ భారతీయుడు అంగీకరించదు."

శ్రీమతి వేదకుమారి మాట్లాడుతూ ప్రజలు యౌవనశక్తిని వినియోగించి ఎన్నికలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎం. వెంకటనారాయణ వందన సమర్పణం చేశారు.

మారిన కేరళ

ప్రతిపక్షాలపై ఢేబర్ విమర్శ

ఎర్నాకులం, ఫిబ్రవరి 11: అసలు సమస్యలను ప్రస్తావించకుండా, వివిధ రాజకీయపక్షాలూ తమ రాజకీయలక్ష్యాల కోసం కేరళరాష్ట్రాన్ని పరిశోధనాలయంగా మార్చారని, ఇదిఎంతో విచారకరమైన విషయమనీ తిరువాన్కూర్-కొచిన్‌లో కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అన్నారు.

శాసనసభలో ఎవరు సభ్యులుగా ఉండాలో అనేవిషయంకాక, ప్రభుత్వస్థాపనకు ఏపక్షప్రతినిధి ఎన్నికకావాలో అన్నది కేరళలో నిశ్చయం కావాలన్నారు. ఇదే ఇక్కడినిజమైన ప్రశ్నఅనీ, ఇది పరిష్కారం అయితే ఇతర సమస్యలన్నీ సులభంగానే పరిష్కారం అౌతాయనీ అన్నారు.

కేరళలో ముఖ్యమైన సమస్య. విద్యావంతులైన నిరుద్యోగులకు తగిన ఉద్యోగాలు చూపడమనీ, ఈ ప్రాంతాన్ని అభివృద్ధిచేయడం అనీ అన్నారు. ఈ విషయాలను గురించి ఆలోచించడానికి బదులు, వివిధ పక్షాలూ రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా నేవ్యవహరిస్తున్నాయన్నారు.

ఆగత ఆరు సంవత్సరాలలోనూ ఈ రాష్ట్రంలో ఎన్నికలు జరగడం ఇది మూడోసారి అనీ, అందువల్ల ఎన్నికలలో ప్రజలు అరితేరి ఉంటారనీ అన్నారు.

స్వతంత్ర అభ్యర్థులకు ఓటుచేయడం వల్ల ఓటు వృథా అౌతుందన్నారు. దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు చేయవలసిం దన్నారు. ఈ సందర్భంలో ఇంతవరకూ కాంగ్రెసు సాధించిన ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించమని కోరారు.

గత 25 సంవత్సరాల కమ్యూనిస్టు పక్ష చరిత్రనుచూస్తే, ఈ పక్షంవల్ల భారతదేశానికి కలిగిన హానీ ఏమిటో బోధపడుతుంది. ఈ పక్షం కమ్యూనిజానికే ప్రప్రథమస్థానం ఇస్తారు; దేశాభివృద్ధి కానీయండి, సుస్థిరత కానీయండి-ఇవన్నీ కమ్యూనిజం తరవాతనే. మనముందు కమ్యూనిజం చూపుతూ, మార్గదర్శకత్వంకోసం ఇతరదేశాలవంక చూస్తారన్నారు.

ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి ఎంతో అభివృద్ధి చెందవలసివుండగా, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టుపక్షాలు సమ్మెలను లేవదీస్తున్నాయన్నారు. కమ్యూనిసుల దృక్పథం మారేవరకు, వీరికి ప్రభుత్వకర్మాగారాలు ఈయకపోవడం మంచిదన్నారు.

ప్రజాసోషలిస్టుపక్షం ఐ.సి.యస్.తో సమం

ఢేబర్ వ్యాఖ్యానం

ఎర్నాకులం, ఫిబ్రవరి 11: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఎన్నికల సభలలో మాట్లాడుతూ ప్రజాసోషలిస్టు పక్షాన్ని ఇదివరలోఉన్న ఐ. సి. యస్. ఉద్యోగపదవితో పోల్చారు. ఐ. సి. యస్. ఆ మాటలను వివరించే "ఇండియన్ కౌరు; సివిల్ కౌరు; పైగా సర్వీస్ కౌరు" అని అనేవారున్నారు. అదేవిధంగా ప్రజాసోషలిస్టుపక్షం ఉందన్నారు. మనిషి మనిషికీ, ప్రాంతి ప్రాంతానికీ ఈ పక్ష ఎన్నికల ప్రమాళిక మారిపోతుందన్నారు. ఏ పక్షానికైనా అధికారంఇచ్చేముందు, బాధ్యతగల ఎవరైనా ఈ విషయాన్ని పరిశీలిస్తారన్నారు.

రంగాగారి ఎన్నికలప్రచారం

తెనాలి, ఫిబ్రవరి 9: శ్రీ ఎన్. జి. రంగా ఇటీవల తమ నియోజకవర్గంలోని సంగుపాలెం, కోడూరు, రెడ్డిపాలెం, భవంవారిపాలెం, పిట్టవారిపాలెం; కాజీపాలెం, పొన్నూరు, కోనుబొట్ల వారిపాలెం, తెలగపాలెం మొదలైన గ్రామాలలో పర్యటించి అనేక బహిరంగ సభలలో ప్రసంగించారు. ఆయన తమ ఉపన్యాసాలలో కాంగ్రెసు ఇంతవరకూ అమలు జరిపిన అభివృద్ధి కార్యక్రమాలను, అనుసరించిన జాతీయ అంతర్జాతీయ విధానాలనూ వివరించి దేశపురోభివృద్ధిని కాంక్షించే వారంతా కాంగ్రెసు అభ్యర్థులనే ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగావెంట శ్రీయుతులు గోవాడ పరంధామయ్య, ఎం. మాణిక్యరావు, మంతెన సుబ్బరాజు, ప్రభృతులు ఉన్నారు.

ఆర్థికాభ్యున్నతికి కాంగ్రెసును గెలిపించండి

గుడివాడ ఏలూరు నియోజకవర్గాలలో ప్రజలకు శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి

గుడివాడ, ఫిబ్రవరి 9: ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి ఆర్థికాభ్యున్నతిసాధనలో ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వంతో సహకరించవలసిందిగా లోక్‌సభ గుడివాడ నియోజకవర్గంలోని కౌనుమోలు గుడివాడ, పెంట్రపగడ, పామర్రు, గన్నవరం, తేలప్రోలు, మానికొండ గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో రాష్ట్రీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ నియోజకవర్గంలోని కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, గన్నవరం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కుదరవల్లి విశ్వేశ్వరరావు, శ్రీయుతులు బొమ్మారెడ్డిసూరారెడ్డి, నూకల వీరరాఘవయ్య, పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డి వల్లభనేని రామబ్రహ్మం, మూడ్రెడ్డి రామారావు, పెలపెల శీతారామయ్య, దుగ్గిరాల రామకోటయ్య గారలు మంత్రిలో ఈ పర్యటనలో పాల్గొన్నారు.

ఆయా గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో ఇంత వరకూ కాంగ్రెసు చేసిన మంచి పనులను శ్రీ గోపాలరెడ్డి వివరించారు. సుస్థిర ప్రభుత్వం నెలకొని ఆర్థికాభ్యున్నతికి అవసరమయిన కార్యక్రమాలను అమలు జరిపేందుకు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించ వలసిందిగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

చీరాల ప్రజలకు ప్రగడ కోటయ్య వినతి

చీరాల, ఫిబ్రవరి 9: వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీయస్.జి.రంగానుబలపరచవలసిందని ప్రదేశ్ కాంగ్రెసుసంయుక్త కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఇటీవల ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ ప్రజలకు మనవి చేశారు.

సమావేశానికి శ్రీ ఊటుకూరు ఉపేంద్రగుప్త అధ్యక్షత వహించారు. శ్రీ ఎనమండ్ర వెంకటప్పయ్య ప్రభృతులు కూడా శ్రీరంగా అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

గుంటూరుజిల్లా కాంగ్రెసు సమావేశం

నరసరావుపేట, ఫిబ్రవరి 9: జిల్లా కాంగ్రెసు కార్యవర్గం సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించే నిమిత్తం శక్తివంచన లేకుండా కృషి చెయ్యాలని శ్రీయుతులు మంతెన వెంకట్రాజు, వెనిగళ్ళ సత్యనారాయణ, బొజ్జా ఆదినారాయణ, ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

సూయజ్‌కాల్వలో ట్రాంకర్ల ప్రయాణం

ఒప్పందానికి బ్రిటన్ అమెరికాల మంతనాలు

న్యూయార్కు, ఫిబ్రవరి 11: సూయజ్ కాల్వలో సూటెటాంకర్లను నడిపించడాన్ని గురించి ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి బ్రిటన్ అమెరికాల మధ్య మంతనాలు సమస్తున్నాయి.

బ్రిటిష్‌వారైతే తమ ఆలోచనలు, అమెరికా ఆలోచనలు ఒకేవిధంగా వున్నట్లు చెప్పుకుంటున్నారుగాని, అమెరికా మాత్రం బ్రిటిష్‌వారు, ఫ్రెంచివారు కలిసి సృష్టించిన కాల్వ వాడకందార్ల సంఘంనుంచి దూరంగా పోతున్నట్లు అన్నిసంగతులు తెలినవారు చెబుతున్నారు.

ముఖ్యంగా కాల్వ కిరాయిని వెల్లించడం విషయం ఈ రెండు రాజ్యాల మధ్య ఏకీభావం కుదరడంలేదు. ఈ కిరాయిని సమితి అంతర్జాతీయ బ్యాంకులో కట్టడం మంచిదనే ఆలోచన అమెరికాకు కల్గుతున్నట్లు తెలుస్తున్నది.

సూయజ్ ప్రాంతంలో పౌరరక్షణ చర్యలు

కెయిరో, ఫిబ్రవరి 11: సూయజ్ కాలువ ప్రాంతంలో పౌరరక్షణ చర్యలను ఈజిప్టు ప్రభుత్వం అమలుపరచ నిశ్చయించుకున్నట్లు నేడు పశ్చిమఆసియా వార్తాసంస్థ ఇల్లడి చేస్తున్నది.

ఈ రక్షణనిమిత్తం ఈజిప్టు జేసీయూంఓ శాఖవారు సయ్యద్ రేవు, సూయజ్, ఇస్మాలియా ప్రాంతాలలో విమానదాడి సంరక్షక స్థావరాలను, పౌరరక్షణ మందిరాలను నిర్మిస్తారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: బ్రిటనుకు పరిమితంగా వస్త్రాలను ఎగుమతి చేయటానికి హాంకాంగ్ సమ్మతించని కారణంగా, భారతవస్త్ర ఎగుమతులకు గరిష్ఠపరిమితిని (సీలింగ్) నిర్ణయించే అంశంపై, భారత, లంకషైర్ వస్త్ర పారిశ్రామికులమధ్య యిటీవల జరిగిన ఒడంబడిక విఫలమయింది.

ఇటలీ సోషలిస్టుపార్టీ

కమ్యూనిస్టులతో పొత్తు నిరాకరణ

వెనిస్, ఫిబ్రవరి 10: ఇటలీ సోషలిస్టుపార్టీలోని అతివాదులు, కమ్యూనిస్టులతో రాజకీయ ఒడంబడికకు పూర్తిగా నిరాకరించారు. ఇదివరలో ఈ ఉభయులకు స్నేహ సంబంధాలు ఉండేవి.

సోషలిస్టుపార్టీ అతివాదవర్గం ఇవాళ జరిగిన పార్టీ సమావేశంలో, సోషల్ డెమోక్రాట్లతో విలీనంకావాలని అత్యధిక సంఖ్యతో తీర్మానించింది.

ఈతీర్మానంద్వారా కొద్దిమాసాల్లో సోషలిస్టులు, సోషల్ డెమోక్రాట్ల మిశ్రమప్రభుత్వ స్థాపనకు అవకాశం ఉన్నట్లు ప్రముఖ ఇటలీ సోషలిస్టులు ఊహాగానాలు ఆరంభించారు.

ఈ విషయంలో, ఇటలీ సోషలిస్టు పార్టీ అతివాదనాయకుడు సీజార్ పెట్రోనెన్నీ నిర్ణయాన్ని పార్టీ హర్షిస్తుంది నిభావిస్తున్నారు.

పార్టీ సమావేశం ముగిసిన తరువాత ప్రతినిధులు 81 మంది సభ్యులుగల జాతీయ సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో శ్రీ నెన్నీకి మంచి సంఖ్యాబలం లభిస్తుందని ఆశిస్తున్నారు. వోటింగు ఫలితాలను యివాళ ప్రకటిస్తారు.

అధికారపక్షం అయిన క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీతరువాతి, కమ్యూనిస్టులు యిప్పటివరకు ద్వితీయ స్థానాన్ని ఆక్రమిస్తూవచ్చారు. ఇప్పుడు సోషల్ డెమోక్రాట్లు, సోషలిస్టుపార్టీలోని అధికారులు సమైక్యం కావటం మూలంగా కమ్యూనిస్టుల స్థానాన్ని వీరు ఆక్రమిస్తారు.

కమ్యూనిస్టులతో తెగత్రెంపులు

పెట్రో నెన్నీ విదానానికి ఆమోదం

వెనిస్, ఫిబ్రవరి 11: కమ్యూనిస్టులలో బంధం తెంపుకుని అతివాద వర్గాలను, కార్మికులను తమ నాయకత్వం క్రిందకు తెచ్చుకోవాలని ఇటలీ సోషలిస్టులు నిర్ణయించారు. పార్టీనాయకుడు సేవార్ పెట్రోనెన్నీ ప్రతిపాదించిన యీ విధానానికి పార్టీ జాతీయ కాంగ్రెసు నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

పార్టీ క్రొత్త కేంద్రసంఘం ఎన్నికలలో మాత్రం నెన్నీ వర

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ శు॥ చతుర్దశి
1957 సం॥ ఫిబ్రవరి 13 బుధవారం
బు॥ చతుర్దశి రా 2-1 పుష్య 21-19
వర్జ్యం 7-17 ల 8-41 కు.
శు॥ పూర్ణిమ ఫిబ్రవరి 14 గురువారం
గు॥ పూర్ణిమ 22-6 ఆ త్రో 18-12 వర్జ్యం
8-27 ల 9-51కు వర్జ్యం రా 4-38 ల
5-2 కు.

ఆంధ్రపత్రిక

ఒకరుచే యవి యొనరించిని
పరవర యుత్రియము తన మనంబున కగు దా
నొయలకు నవపేయకునికి
పరాయణము పరమదరద పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ శు॥ చతుర్దశి
బుధవారం

ఇజ్రేల్ విపరీత వైఖరి

ఈజిప్టునుంచి ఇజ్రేల్ సేనలు నిర్నిబంధంగా వైదొలగాలని సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ స్పష్టంచేశారు. దురాక్రమణ జరిపిన దేశానికి హామీలు అడిగేహక్కు లేదని ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని అంగీకరించివెంటనే సేనలను ఈజిప్టు నుంచి ఉపసంహరింపనిపక్షంలో ఇజ్రేల్‌పై సమష్టి చర్యలను తీసుకోవడం గురించి ఆలోచింపవలసి వుంటుందనికూడా సమితి కార్యదర్శి సూచించారు. అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కూడా బెన్‌గురియన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఇజ్రేల్ సమితి తీర్మానాన్ని పాటించనిపక్షంలో అమెరికా - ఇజ్రేల్ మైత్రికి భంగం కలగవచ్చునని శ్రీ ఐసెన్‌హోవరు స్పష్టంచేశారు. అయినా ఇజ్రేల్ విధానంలో ఇంతవరకూ మార్పేమీ రాలేదు.

సూయజ్ కాల్వద్వారా ఇజ్రేల్ నౌకల రాకపోకలకు ఎలాంటి అవరోధాలూ వుండవని, ఇజ్రేల్‌పై దురాక్రమణ చర్యలు జరపమని ఈజిప్టు హామీ ఇచ్చేవరకూ సేనల ఉపసంహరణ గురించి తాము చెప్పకల్గింది ఏమీ వుండదని ఇజ్రేల్ అధికారులు స్పష్టం చేశారు. ఈ షరతులను ఈజిప్టు ఎన్నటికీ అంగీకరింపదు. సమితి కార్యదర్శి ఈ షరతులను తిరస్కరించారు. ఈ షరతులను తిరస్కరిస్తూ వారు ఇజ్రేల్ ప్రభుత్వాన్ని రెండుప్రశ్నలు అడిగారు. గాజానుంచి సైనికదళాలను, పౌర ప్రభుత్వాన్ని ఉపసంహరింపవలసి వుంటుందని ఇజ్రేల్ గుర్తించినదా? ఎల్ అరూజావద్ద ఇజ్రేల్ ప్రాంతంలో సమితి సైనికదళాలను నిలివేందుకు సమ్మతిస్తుందా? ఇజ్రేల్ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకలిగినపుడు ఇజ్రేల్ కోరే హామీలనుగురించి విచారింపవచ్చునని శ్రీ హామర్షెల్డ్ అభిప్రాయపడినారు.

ఇజ్రేల్ వైఖరిని గమనించి సమితి ఇకమీదట ఏచర్యలు తీసుకోవలసి వుంటుందో విచారించాలని కార్యదర్శి సూచిస్తున్నారు. సమితి కార్యదర్శి లేఖలకు ఇజ్రేల్ ఇంతవరకూ సమాధానం పంపకపోవడం కూడా విపరీతంగా వున్నది. 1949 వ సంవత్సరపు యుద్ధ విరమణ ఒడంబడికను పూర్తిగా పాటింపగలమని ఈజిప్టు ప్రభుత్వం హామీ ఇచ్చినది. ఈ హామీకి విరుద్ధంగా ఈజిప్టు ప్రవర్తించే పక్షంలో ఈజిప్టును ఐక్యరాజ్య సమితి అతుపులో వుంచగలదు. ఈ జిప్టు నుంచి సేనలను ఉపసంహరింపక పోవడాన్ని ఇజ్రేల్ ఏ విధంగానూ సమర్థించలేదు.

పశ్చిమాసియాలో సామాన్యులు పరిస్థితులు ఏర్పడ్డానికి, ఆ ప్రాంతానికి సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం కావడానికి ఇజ్రేల్ సేనల ఉపసంహరణ ముఖ్యమనీ, ఈ పని జరిగితేగాని వివిధ సమస్యల పరిష్కారానికి సంప్రతింపులు ప్రారంభించడం సాధ్యం గాదని సమితి కార్యదర్శి వారి నివేదికలో స్పష్టంచేశారు. ఇజ్రేల్ సమితి తీర్మానాన్ని అంగీకరించి, ఆ ప్రకారం సేనలను ఉపసంహరింపనిపక్షంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడగలవని, శాంతి యుత పద్ధతుల ద్వారా సమస్యలను పరిష్కరించడానికి ఐక్యరాజ్యసమితి తీసుకుంటున్న చర్యలు విఫలంకావడం అందరికీ ప్రమాదకరమేనని శ్రీ హామర్షెల్డ్ హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడు, విదేశాంగ కార్యదర్శి ఇజ్రేల్ వైఖరిలో మార్పు తీసుకురావడానికి, బెన్‌గురియన్ ప్రభుత్వం సమితి తీర్మానాన్ని అంగీకరించేట్లు చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ కృషి ఫలించగలదని ఆశింపవచ్చును.

మద్రాసు-ఢిల్లీ చలవరైళ్లు

కొద్దిమంది ప్రయాణికులతో తొలిప్రయాణం

మద్రాసు, ఫిబ్రవరి 12: మద్రాసు-ఢిల్లీ మధ్య వారానికి రెండుసార్లు ప్రయాణంచేసే విలాసవంతమైన మొదటి చలవరైలు ఢిల్లీ నుంచి నిన్న ఉదయం 10 గంటలకు సుమారు 80 మంది ప్రయాణికులతో సెంట్రలు స్టేషనుకు వచ్చింది. ఈరైలు 1360 మైళ్లు 41 గంటలలో ప్రయాణంచేసింది.

మద్రాసు నుండి ఢిల్లీ వెళ్లే ఈరైలు నిన్న సాయంత్రం 5 గంటలకు ప్రస్థమంగా బయల్దేరి వెళ్లింది. ఈచలవరైలులో ప్రయాణికులకుగల వసతులను ప్రజా సంబంధపు ఉద్యోగి శ్రీ కె. శ్రీనివాసన్ పత్రికా ప్రతినిధులకు చూపెట్టారు.

ఇందులో డబ్ల్యు పి. తరగతి ఇంజను, 7 పెట్టెలు ఉన్నాయి. మొదటి కడపటి పెట్టెలలో రైలు చలవదనానికి వలసిన విద్యుత్ ప్రసార యంత్రాలు గార్డుల స్థానాలు కలవు. ఒక ఉన్నత తరగతి చలవపెట్టె 8 వ తరగతి చలవ పెట్టెలు మూడు, రెండు సాధారణ సామాన్యుల పెట్టెలు భోజనవసతి చలవపెట్టెయీ రైలులో యిమిడి ఉన్నవి. చలికాలంలో కావలసినంత ఉష్ణాన్ని ప్రసారం చెయగల ఏర్పాటు ఉండడంవల్ల ఆరైలులో సుఖంగా ప్రయాణానికి వీలు ఉంటుంది.

మూడవతరగతి ప్రయాణికులకు ఆసనాలుగా మెత్తని కుర్చీలను అమర్చారు. ఈ ప్రయాణికులు నిద్రపోవటానికి ప్రత్యేక ఏర్పాట్లు ఏమీ లేకపోయిననూ ఆ కుర్చీలనే పడక కుర్చీలుగా మార్చుకొని రాత్రిళ్లు నిద్రపోయేందుకు వీలున్నది. ప్రయాణికులు తిమతో చిన్నతోలు పెట్టెలవంటివి మాత్రమే ఉంచుకోవచ్చును. మంచి సదుపాయాలతో స్నానపుగది పాయిఖానాలు ఉన్నాయి.

ఈ రైలులో 240 మూడవ తరగతి ప్రయాణికులకు, 20 మొదటి తరగతి ప్రయాణికులకు స్థలముండు. భోజన వసతి పెట్టెలో శాఖాహారులకు, కాని వారికికూడా ఏర్పాట్లు ఉన్నాయి.

దీనిలో మూడవతరగతి ప్రయాణికులకు ఢిల్లీకి రూ. 65-10-0 మొదటి తరగతికి రూ. 230-0-0 లెల్లించాలి. సాధారణ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో 3 వ తరగతికి రూ. 37-4-0 మొదటి తరగతికి రూ. 109-8-0 అయి ఉన్నది. ఈ చలవరైలు ఢిల్లీనుంచి ప్రతి సోమ శుక్రవారాలలో ఉదయము 10 గంటలకు మద్రాసు సెంట్రలుకు వచ్చి అదే రోజులలో సాయంకాలం 5 గంటలకు ఢిల్లీ వెడుతుంది.

నిన్న ఢిల్లీ వెళ్లినమొదటి రైలులో 40 మంది మూడవతరగతి ప్రయాణికులు, 5 గురు మొదటితరగతి వారు వెళ్లారు. దక్షిణరైల్వే జనరలు మేనేజరుతో సహా రైల్వే ఉన్నతోద్యోగులు ఏర్పాట్లను తనిఖీచేశారు.

రైల్వేశలహా సంఘసభ్యులు తిరుపతి దేవస్థానం కమిషనరు శ్రీ సి. అన్నారావు, శ్రీమతి కామేశ్వరమ్మ కుప్పుస్వామి మొదలైనవారు కూడా చలవరైలు సదుపాయాలను చూచారు.

ఆంధ్రప్రదేశ్ ద్రవ్యస్థితి: 2

పంచవర్ష ప్రణాళికలు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

ఈనాడు దేశంలో నడుస్తున్నది పూర్వపురోజుల రివిన్యూపద్దుల ఆయవ్యయము కాదు. భారత దేశంలో స్వాతంత్ర్యం సాధించినతర్వాత, 1950 లో రిపబ్లిక్ అవతరణతో పంచవర్ష ప్రణాళికల విధానంతో అభివృద్ధి సాధింపబడుతున్నది. ఇంతవరకు మొదటి పంచవర్షప్రణాళిక ప్రారంభించడం 1956 మార్చి 31 లో అది పూర్తిఅయి, అనాటినుండి రెండవ పంచవర్ష ప్రణాళిక అమలు ప్రారంభం అయింది. ఇప్పుడు మనం రెండవ పంచవర్షప్రణాళికా నిర్వహణలో వున్నాం.

ప్రథమ పంచవర్షప్రణాళిక భారత దేశం మొత్తానికి 2069 కోట్ల అంచనాలతో ప్రారంభించి 2856 కోట్ల రూపాయలతో ప్రథమ పంచవర్ష ప్రణాళిక నికరం చేశారు. ఈ ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభదశలో ఆంధ్రులు అటు మద్రాసురాష్ట్రంలోనూ, ఇటు హైదరాబాదు రాష్ట్రంలోనూ వుండి ప్రత్యేక వ్యక్తిత్వం లేకుండా వుండిపోయారు. 1953 అక్టోబరులో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం యేర్పడింది. ఆంధ్రరాష్ట్రం గత ప్రణాళిక స్వయంగా నడుపుకుంది. ఆంధ్రవాటా ఇందులో 75.9 కోట్లుగా నిర్ణయింపబడింది. ఇండియా మొత్తంగా ప్రణాళిక నుద్దేశించిన 2856 కోట్ల వ్యయానికి ఈ క్రింది ద్రవ్యాధారాలు అంచనా వేయబడింది. (1) పన్నులు, (ప్రజలపాలుపులు (2) రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆదాయాలు, (3) లోటు బడ్జెటువిధానం, (4) విదేశాలసహాయం, విదేశాల చలామణి (5) దేశంలోని ద్రవ్యం, వస్తువులు ముడిపదార్థాలు.

బొంబాయిప్లాన్

ఇంతకుముందు 1945లో బొంబాయి ప్లాను అంటూ ఇండియాలోని తాతా బిర్లా మున్నగు పెట్టుబడిదారులు ఒక ప్లాను వేశారు. వారు మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో 10000 కోట్లు వ్యయంచేయటానికి అంచనా వేశారు.

బొంబాయిప్లాను 1945

(కోట్ల రూపాయలలో)

అభివృద్ధి పద్దు	మొదటి ప్లాను	రెండవ ప్లాను	మూడవ ప్లాను	మొత్తం
ముఖ్య పరిశ్రమలు	480	1200	1800	3480
వాడుక పరిశ్రమ	310	330	360	1000
వ్యవసాయం	200	400	640	1240
రహదార్లు	110	320	510	940
విద్య	40	80	370	490
ఆరోగ్యం	40	80	330	450
గృహవసతి	190	420	1590	2200
వివిధాలు	30	70	100	200
మొత్తం	1400	2000	5700	10000

దీనికి అవసరమైన ధనం అంచనా వేసినపుడు ధనంది పెద్దసమస్యకాదని, నీడవలె (Camp follower) ప్లానుతోపాటు అదే వస్తుందనే ఆశ కలిబుచ్చారు. ఈ క్రింది అంచనాలు వేశారు. దాచిన ధనం 800 కోట్లు, స్టెర్లింగు నిల్వలు 1000 కోట్లు, ఎగుమతి దిగుమతి తేడాలు 600 కోట్లు, దేశీయ ద్రవ్యం 4000, సేవింపునుండి 8400 విదేశాలనుండి ఋణం 700 కోట్లు మొత్తం 10,000 ల కోట్లు రూపాయాలు ధైర్యంగా అంచనా వేశారు.

ప్రథమ ప్రణాళిక

పెట్టుబడిదారుల అంచనాలు అటులుంటే, మన ప్రభుత్వం ముందు వెనుకలాలోచించి ఈ ప్రథమ పంచవర్ష ప్రణాళికను ఈ క్రిందివిధంగా ఆధారాలు అంచనా వేశారు.

ఆధారాలు	(కోట్ల రూపాయలలో) కేంద్రం	రాష్ట్రాలు	ప్లాను
ప్రభుత్వపు మిగులులు			
1. ఆనుదినరివిన్యూవన్దు	160	408	568
2. రైల్వేలు	170	—	170
ప్రజలనుండి			
1. ఋణాలు	36	79	115
2. స్వల్ప నిల్వలు	270	—	270
3. డిపాజిట్లు	90	45	135
విదేశాలు సహాయం	156	—	156
తేడా, తరుగుబడ్జెట్లు, ఋణాలు	615	—	615
మొత్తం			2069

(ఇందులో విదేశాలసహాయం 1951-55 లలో 144 కోట్లు అందింది. 70 గోట్లు లభిస్తుందని ఆశించారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక

ఇక రెండవ పంచవర్ష ప్రణాళిక 4800 కోట్ల రూపాయలుగా వేయబడింది. ఈ అభివృద్ధిలో 2241 కోట్ల రూపాయలు రాష్ట్రంవారీ అభివృద్ధికి నిర్దేశించారు ఇంగుకు ద్రవ్యసాధనాలు ఈ క్రింది విధంగా అంచనా వేశారు.

(కోట్ల రూ.)

1. దేశంలోని ఆధారాలు	800
(i) ఈనాటి రివిన్యూఖాతాలలో అదనం.	
(a) ఈనాటి పన్నులవల్ల	350
(b) అదనపు పన్నులవల్ల	450
(ii) ప్రజలనుండి ఋణాలు	1200
(a) మార్కెట్లలో ఋణాలు	700
(b) స్వల్ప ఆదాయాలు	500
(iii) బడ్జెటులో ఇతర ఆధారాలు	400
(a) అభివృద్ధి ప్రణాళికలకు రైల్వేనుండి	150
(b) ప్రావిడెంటుఫండ్-ఇతర డిపాజిట్లూ	250
2. విదేశాలనుండి సాధించవలసింది	800
3. లోటుబడ్జెటులు	1200
4. దేశంలో సేకరించవలసింది	400
	4800

(రాష్ట్రాలు - కేంద్రం) ఈ అయిదు సంవత్సరాలలో 450 కోట్ల అదనపు పన్నులు, 1200 కోట్ల లోటు బడ్జెటులు మరొక 800 తరుగు భర్తీచేయడం వుద్దేశించబడింది. నా అభిప్రాయంలో (చాలామంది ఆర్థికవేత్తలు నాతో అంగీకరిస్తారని ఆశిస్తా.) దేశపు ఆర్థిక స్థితి సంవత్సరానికి 150 కోట్లు లేక ప్లానుకాలంలో 5 సంవత్సరాలకు 800 కోట్ల రూపాయలకన్నా పెంచటానికి సాధ్యంకాదు." మరియు "పన్నులు పెంచడంవల్లగాని, లోటు బడ్జెట్ విధానంవల్లగాని జన సామాన్యంపై వేయబడు అదనపుభారం ఇండియాలో నూటికొకరుగా, కొలదిమంది ఉన్నకలవారిపై విధించె సమర్థవంతమైన క్రమానుగత పన్నులతో సరిచేయవలసి వుంటుంది. ఇదిమినహాయించి ప్లాను సమయంలో వ్యయం పెంచితే ధనవంతుల ఆదాయాలు చుక్కలంటుతాయి. ప్రజాసముదాయం అందరిపై మోపబడిన ఈ భారం ప్రజాసామ్యసమాజంయొక్క న్యాయానికి సమత్వానికి విరుద్ధం అవుతుంది" అని కూడా అన్నారు.

ఇది నిజం. అందుకే క్రింది అంకెలే సాక్ష్యం. ఇండియాలో రాబడిపన్ను చెల్లించేవారిలో తరగతులు, వారి ఆదాయం వారుచెల్లించేపన్ను గమనించండి:

1951-52 రాబడి పన్ను

రాబడి తరగతి	చెల్లించేవారు	ఆదాయం(లక్షలలో)	రాబడిపన్ను
0— 5000	283600	10848.59	281.22
5001— 10000	226822	15696.86	789.74
10001— 25000	101858	19998.75	1734.31
25001— 50000	22865	7744.33	1548.38
50001—100000	7494	5089.30	1216.55
100001—200000	2614	3514.96	917.78
200001 పైగా	2128	20896.76	5192.48
మొత్తం	647376	78289.55	11675.47

అంటే రాబడిపన్ను చెల్లించే 647376 మందిలో 2128 మంది సగంపన్ను చెల్లించుచున్నారు. వారి ఆదాయాలు చుక్కలంటుతున్నాయి. సూపర్ టాక్సు రాబడిలోనూ అంతే. సూపర్ టాక్సు 49076 మంది 7912 లక్షలు చెల్లించుతుంటే ఒక్క 768 మంది 3974 లక్షలు చెల్లించుతున్నారు. 49076 మంది ఆదాయం 40243 లక్షలుగా వుంటే ఈ 768 మంది ఆదాయం 39 కోట్ల 74 లక్షలుంది,

ఈ కొల్కటా చెప్పినదినిజంఅయింది. 1939 లో 100 గా వున్న ధరలు దేశవ్యాపితంగా 1956 జూన్‌లో 402.3 గా పెరిగినవి. ఆంధ్రదేశానికి గమనించితే 1956 నవంబరుకు 460 వరకు అందుకున్నది. కర్నూలుజిల్లా మాధవరంలో 541 వరకు పెరిగింది. ఈ ధరల పెరుగుదలవల్ల కొందరి చేతులోనైనా ధనంవుంటుందని, దానిని పేదింస్సులో పెట్టవచ్చునని తెలుసవచ్చు నేమో కాని ఈ ధరల పెరుగుదలవల్ల ప్లానింగు వ్యయం కూడా దామాషా పెరుగుతుందని ప్లానింగు కమీషన్ సభ్యుడు శ్రీ కె. పి. నియోగి హెచ్చరించారు. ఇంగ్లాండులోవున్న ప్లానింగునిల్వలు తిగ్గిపోతున్నవి.

1954 నుండి ఈ క్రింది విధంగా ప్లానింగు నిల్వల లావాదేవీలుంటూ వచ్చాయి.

ప్లానింగు నిల్వలు

ప్రారంభి నిల్వ.	తుది నిల్వ.
1954 730	730
1955 730	735
1956 735	400

రెండు ప్రణాళికలు

(కోట్ల రూపాయలలో)

అభివృద్ధి పద్దు	మొదటి ప్లాను	రెండవ ప్లాను	మొత్తం
వ్యవసాయం, సాముదాయక అభివృద్ధి	357	568	925
ఇరిగేషను - విద్యుచ్ఛక్తి	661	913	1574
పరిశ్రమలు	179	890	1069
రవాణా	557	1385	1937
సాంఘిక సేవ	533	945	1478
వివిధాలు	69	99	168
మొత్తం ...	2356	4800	7156

ప్రథమ ప్రణాళిక అయింది. రెండవ ప్రణాళిక ప్రారంభించిన సంవత్సరమే ప్లానింగు నిల్వల వ్యయం కనుపించుతున్నది. దీనికి తగిన ఆదాయ ఆధారాలు పరిశీలించవలసివుంది.

ఈ వివరాలనుగురించి బ్రిటిష్ ద్రవ్యవేత్త శ్రీ నికలస్ కాల్డార్ తనువ్రాసిన ఇండియా ప్రభుత్వానికి అందజేసిన 'ఇండియా పన్నులసంస్కరణ'లో ఈ విధంగా వ్రాశారు:

"రెండవ పంచవర్ష ప్రణాళిక మనదేశ ద్రవ్యాధారానికి కావలసిన పరిమాణం 300 కోట్ల నిలువే అయినప్పటికి 400 కోట్ల నిల్వవుండడం, సంతృప్తిచెందగిన విషయమేగాని ఈ సంవత్సరం దాదాపు 200 కోట్లు వ్యయం చేయడం తటస్థించింది. ప్రపంచబ్యాంకు వారు అప్పులయెరతో ఇండియా విధానాలు తమ గుప్పెటలో పెట్టకోవాలెననే మంతనాలు, బెదిరింపులు ఎగచేలేలు పోస్తున్నారు. ఇండియా ప్రభుత్వం ధైర్యంగా వీటిని ప్రతిఘటించుతున్నది ఈ నాడు ప్రభుత్వ నిర్వహణలో అధిక వ్యయం అవుతున్నదని కేంద్రప్రభుత్వంలోని ఆర్థిక వేత్తలు ఆలోచిస్తున్నారు. ఇదివరలో ఋణాలకై మార్కెటులో ప్రకటించి వచ్చినంతి సులువుగా ఇప్పుడు రాగలదా, వచ్చినా ఎప్పుడూ ఋణం చేయడం సరియగు పద్ధతియా యని. అసలు పన్నులు అధికంగా వసూలు అవుతేవాయని అసలు ప్లానింగు ఉత్పత్తివల్ల, దేశ ఆర్థిక విధానంలో సంచలనం ఉన్నంతి అభివృద్ధి కలగడం లేదని, ద్రవ్యవిధానం పునరాలోచన చేయవలసినస్థితి వచ్చినదనిఢిల్లీ పెద్దలు భావించుతున్నందుకు ఆధారాలు లేకపోలేదు.

రాష్ట్ర స్వాతంత్ర్యం, రాష్ట్రాల ఆర్థికస్వాతంత్ర్యం-సెంట్రల్ ప్రభుత్వ ఆర్థికవిధానాలు మరుపుతగిలినవి. ప్లానింగుకు కావలసిన ధన సేకరణకై కేంద్ర ప్రభుత్వం యేయే ద్రవ్యాధారాలంటే వాటినన్నింటిని లాగేకేంద్రశాఖలుగా నిర్ణయించుకుంటున్నది. రాష్ట్ర ప్రభుత్వము అదనంగా తాము వేయదలచిన పన్నులేవాయని ఆలోచనలోపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి 'వేయగలిగిన పన్నులన్నీ వేశాం' అన్నారు. ఇది యథార్థ విషయమే. అయితే రాష్ట్రాలు పన్నులు ఇంకా అదనంగా వేయడం లేదని, వేయవలసిందని రాష్ట్రాలపై ప్లానింగు కమీషను వత్తిడిచేస్తున్నది. రాష్ట్రాలలో ఇంకా అదనపుపన్నులు వేయకుండా కేంద్రంలో వేయడం భారుండదని ప్లానింగు కమీషను తమ ప్రతినిధులను రాష్ట్రాలకు పంపి ఇంకా వేటిపై పన్నులు అదనంగా వేయవచ్చునో పరిశీలన చేస్తున్నారు.

జాన్‌మత్తాయి అధ్యక్షతనుయేర్పడిన పన్నుల విచారణసంఘం నుడివినట్టు ఫైనాన్సుకమీషను యే ర్పాటువల్ల కేంద్ర ద్రవ్యాదాయాలపై ఇదివరకటికన్నా రాష్ట్రప్రభుత్వాలు అత్యంతశ్రద్ధ చూపుతున్నమాట నిజం. అట్టి ఈనాటిప్లానులు అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమాలు వీటిని పురస్కరించుకుని రాష్ట్రాల ద్రవ్యమూన స్థితిగతులెట్లు పెంచవలేనా అని కేంద్రం పట్టుదలచూపుతున్నది.

కేంద్రానికి రావలసిన రాబడిపన్నుల ఎగచేలవల్ల ఎంత ప్రభుత్వం నష్టపడుతున్నదో. కాసరత్యోఉన్న చిక్కుల వల్ల కూడా వసూళ్లలో అభ్యంతరాలు వస్తున్నవని రాబడిపన్నుల విచారణసంఘం తేల్చింది. శ్రీ కాల్డారుకూడా రాబడిపన్ను శాసనంలో ముఖ్యమైన మార్పులు రావలెనన్నారు. ఈనాడీ ద్రవ్యవేత్తలను రాష్ట్రపన్నులు పెంచడమూ, కేంద్ర పన్నులు పెంచడమా అనేసమస్య ఎదుర్కొన్నది. రాష్ట్రపన్నులు పెంచనిచో కేంద్రం యెట్లా పెంచుతుంది అనేది ఒకవాదం, కేంద్రానికి పెంచేఅవకాశాలున్నవికొని రాష్ట్రాలకు అవకాశాలు కన్పించడం లేదనేది యథార్థం. అయితే ప్లానింగు క్రమంగా జరుగుటకు తగు ద్రవ్యం సాధించడం యెట్లాఅనే జటిలమైన ఆర్థికవేత్తలు, రాష్ట్రప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం, ప్లానింగు కమిషనువున్న ఈసందర్భంలో శ్రీ సంతానం అధ్యక్షతనను ఈ రెండవ ఫైనాన్సు కమీషను పన్నులు పెంచడం, పన్నులు వేటి మీద వేయవలెనో సూచించే అధికారం లేకపోయినా ఈసమస్యల నన్నింటిని సమగ్ర పరిశీలన-అవలోకన చేయవలసిన భారం, శాస్త్రీతి యేర్పడుతున్నది. ఆ విధంగా ఈ కమీషను నిర్ణయాలు అత్యంతక్రియాత్మకతతో గమనించవలసివుంది.

ఈ నాడురాష్ట్రప్రభుత్వాల ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా లేవని తెలియనప్పుడు. అసలువిధానమే లోటుబడ్జెటుల విధానంగా వున్నప్పుడు అదనపు బడ్జెటులుంటే ఆశ్చర్యపడవలసిందేగాని లోటుబడ్జెటులు ఆశ్చర్యజనకాలు కానేకావు.

పాలనావిధానం రాజకీయంగాగాని, రాజ్యాంగంగాగాని, ఆర్థికంగా గాని, ద్రవ్యస్థితిగాగాని, కేంద్రీకృతంగా నడుస్తున్నదా, రాష్ట్రీయంగా నడుస్తున్నదా అంటే ఫెడరల్ విధానంగా నడుస్తున్నదా, యూనిటరీ విధానంగా నడుస్తున్నదా తేలనిస్థితిలో వుంది.

సంస్కరణ, అభివృద్ధికర మార్పులు ప్లానింగు కమీషను ఆదేశించి కూడా ఆయా రాష్ట్రాలు అభివృద్ధి నిరోధకంగనో, మందకొడిగనో జరుపదలంచితే రాష్ట్రాలకే వదిలాం అంటున్నారు. రాష్ట్రాలకు యిచ్చిన మొత్తాలలో అభివృద్ధి ప్రణాళికలలో ఒకదాని బదులు మరొకటి సాగిస్తే వీలులేదు. ప్రతిదానికి సగం రాష్ట్రం పెట్టకోవాలి. లేకపోతే మురిగి పోతుందంటున్నారు. అటులే పన్నుల విషయంలో ఆయా పన్నులు విధిగా వేస్తేనే ప్లానింగు కమీషను సహాయం పొందగలరంటున్నారు. ఇది రాష్ట్రాలకు స్వేచ్ఛయో, కేంద్రానికి స్వేచ్ఛయో తేలడంలేదు. రాష్ట్రాల ఆదాయాలు ఎటుల సరిచేసుకోవాలెనో తేలదు. మొత్తంమీద ఆలోచిస్తే పన్నుల విధానం రాష్ట్రకేంద్ర పద్దుల వివరాలు తీవ్రతర మార్పులు అవసరమని తోస్తున్నది.

పన్నుల విధానంతో ఫైనాన్సు కమీషనుకు సంబంధం లేదు. వీరిపని రాష్ట్రాలకు కేంద్రంలో నికరాదాయంలో ఏ మాత్రంగా ఆర్థిక సహాయం యివ్వడం అనేది కర్తవ్యం. ఈ సందర్భంలో కేంద్రంనుండి రాష్ట్రాలకు విరాళాలివ్వగలిగిన పద్దుల ఆదాయాలు, విధానం చర్చించుదాం.

రాబడిపన్ను-కేంద్రం నుండి రాష్ట్రాలకు పంచవలసిన ఆదాయాలలో రాబడి పన్ను చాలా ప్రధానమైంది. ఇది అనుదినం పెరుగుతున్నది. ఏ విధంగా పెరుగుతున్నదీ ఈ క్రింది అంకెలు విశదం చేయగలవు.

రాబడి పన్ను

(లక్షల రూపాయలు)

సం.	రాబడిపన్ను.
1920-21	60,85
1925-26	75,86
1930-31	72,60
1935-36	84,09
1940-41	86,77
1945-46	387,27
1950-51	444,91
1951-52	5,12,30
1952-53	4,48,59
1953-54	4,20,33

ఈ మొత్తంలో ఎగచేతలు, శాసన బలహీనాలవల్ల చాలా ఆదాయం తగ్గుతున్నదని. అంగుళే శ్రీ కాల్డారు సమర్థవంతంగా వసూళ్ళు జరగడం లేదన్నాడు. ఎగచేతలవల్ల, 200 నుండి 300 కోట్లు పోతున్నదన్నారు. ఈ రాబడి పన్నును సమర్థవంతంగా వసూలు చేయాలెనంటూ- 1. రాబడి పన్ను, 2 పెట్టుబడి లాభాలపై పన్ను, 3 వార్షిక సంపదపై పన్ను 4 వ్యక్తి వ్యయంపై పన్ను 5 దానాల పన్ను అను అయిదు రకాల పన్నులు సూచించారు. ఇందులో రాబడిపన్ను వుండనే వుంది. పెట్టుబడి లాభాలపై పన్నును పునరుద్ధరిస్తు ఈ (1956) డిసెంబరులో పార్లమెంటు శాసనం చేసింది. దీనివల్ల వెంటనే రాకపోయిన తర్వాత సాలుకు రు. 30 కోట్లు అదనపు ఆదాయం వస్తుందన్నారు. శ్రీ కాల్కారు, శ్రీ టి. టి. కృష్ణమాచారి-ఆర్థికమంత్రి 15 కోట్లు వస్తుందన్నారు. కేంద్రప్రభుత్వశాఖలో ఒక రు దీని ఆదాయం ఈ సంవత్సరంనుండే వస్తుందని అది 8 నుండి 10 కోట్ల మధ్యలో వుంటుందని అంచనా వేశారు. ఇక మిగిలిన మూడుకొలు పన్నులు వున్నవి. వీటిఅన్నింటివల్ల అదనపు ఆదాయం 120 నుండి 130 కోట్లు వస్తుందన్నారు.

ఎక్సైజు సుంకాలు: ఫైనాన్సు కమీషను పరిశీలనచేసి పంపకం చేయవలసిన నికరాదాయాలలో ఎక్సైజు సుంకాల ఆదాయంకూడా వుంది. ఈ ఎక్సైజు సుంకాలమీద ఈ క్రింది విధంగా ఆదాయాలు వస్తున్నవి.

ఎక్సైజు సుంకాలు (లక్షల రూపాయాలు)

పద్దు	1953-54	1955-56 అంచనా
1. మోటారు స్పిరిట్	2,62	21,80
2. కిరోసిన్	33	1,75
3. చక్కెర	143	10,00
4. అగ్గిపెట్టెలు	878	900
5. ఉక్కువస్తువులు	60	70
6. టైర్లు	495	5,30
7. పొగాకు(చుట్టలు)	3324	34,95
8. గడ్డినూనెలు	281	3,00
9. కాఫీ	79	90
10. తేయాకు	212	3,50
11. వస్త్రాలు	2158	26,50
12. సెలబార్గు	—	2,10
13. కృత్రిమఉట్టు	—	35
14. సిమెంటు	17	2,30
15. పంచులు	7	130
16. పాదరక్షలు	7	85
17. ఇతరాలు	44	40
	92,92	124,70

1951-52 లో 87.78 కోట్లున్నది, 1953-54 లో 92-92 కోట్లుగా పెరిగింది. అది 1955-56 లో చివరలో 140 కోట్ల రూపాయలకు పెరిగింది. 1956-57 లో ప్రస్తుతం అంచనా 170.45 కోట్లుగా హెచ్చింది.

అయితే ఇందులో పొగాకు, అగ్గిపెట్టెలు, గడ్డి నూనెలను ఈ మూడు పద్దులలోని దామాషా ఎకరాదాయం మాత్రమే రాష్ట్రాలకు పంచబడుచున్నది. అసలు ఎక్సైజువల్ల వచ్చే 124,70 లక్షలలో ఈ మూడు పద్దులక్రింద ఆదాయం 4695 లక్షలు మాత్రం అంటే మూడవ వంతే. మిగతే రెండువంతులలో రాష్ట్రాలకు ఇవ్వగా దామాషా యివ్వడమే లేదు.

పొగాకు: ఇక ఈ పద్దులలో పొగాకు సమస్య ఒకటి ప్రధానంగా వుంది. ఇది ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు, సంబంధించినదిగనే వుండవలి. ఇతర ప్రాంతాలలోవున్నా ఇక్కడే అధికం. దీనిని గురించి కేంద్రప్రభుత్వపు వ్యవసాయ శాఖ ఆర్థిక సలహాదారు "1954-55న ఇండియాలో పొగాకులో ఈక్రిందివిధంగా వ్రాశారు. "పొగాకు ఇండ

కేంద్ర సహాయం రాగానే వేతనాల హెచ్చింపు

ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి హామీ

నరసాపురం, ఫిబ్రవరి 10: "కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తేతప్ప నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకూ, ప్రాథమికోపాధ్యాయులకూ రాష్ట్రప్రభుత్వం ఇప్పటికంటే ఎక్కువ వేతనాలు ఇచ్చే అవకాశం కనిపించదు. సహాయం చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం. అంతా కాకపోయినా, కొంత సహాయమయినా వస్తుందని అనుకొంటున్నాం." అని నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరాజు నిన్న ఇక్కడికి రాగా ఈ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్న కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ మాగంటి బాపినీడు స్వాగతంచెప్పారు. బహిరంగ సభకు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

ప్రాథమికోపాధ్యాయులకూ, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకూ ప్రభుత్వం చేయదలచిన సహాయం వివరించవలసిందిగా శ్రీ పరకాల శేషావతారం అభ్యర్థించారు.

కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకు చేసిన మంచిపనులను శ్రీ సత్యనారాయణరాజు వివరించారు. శ్రీ నెహ్రూకే వోట్లు ఇస్తున్నామనే దృష్టితో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసును గెలిపించవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి వివరించి ఇట్లా అన్నారు: "ఆహారధాన్యాల ధరలను తగ్గించే విషయమై కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తున్నేవున్నది. మళ్ళీ కంట్రోళ్లను అమలులోకి తీసుకువచ్చే ప్రసక్తి లేదు. మన రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు ఆహారధాన్యాలు ఎగుమతి కాకపోతే ధరలు పెరగవు. అట్లాచేస్తే మనకు ఇతర రాష్ట్రాలనుంచి కావలసిన వస్తువుల దిగుమతికి అవరోధం కలుగుతుంది. దుకాణాలకు పుష్కలంగా ఆహారధాన్యాలవస్తే ధరలుతగ్గకతప్పదు. ఈవిషయం కేంద్రప్రభుత్వ ఆలోచనలో ఉన్నది."

"విదేశాలనుంచి వచ్చిన ప్రముఖులనేకమంది శ్రీ నెహ్రూ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తుంటే కమ్యూనిస్టులు విమర్శించడం హాస్యాస్పదంగా ఉన్నది. ఈ ఎన్నికలలో స్వతంత్రులకు ప్రజలు గుణపాఠం చెప్పాలి."

శ్రీ మాగంటి బాపినీడు ప్రసంగించిన తరువాత శ్రీ శేషావతారం వందన సమర్పణ చేశారు.

ఎన్నికఅయి మీరు చేసిందేమిటి?

వి. డి. ఎఫ్. అభ్యర్థికి ప్రజల ప్రశ్న

గల్లంతుతో సభ సమాప్తి

కొత్తగూడెం, ఫిబ్ర 11: ఇల్లందు నియోజక వర్గానికి చెందిన మాణిక్యారం అనే గ్రామంలో ఇటీవల వి. డి. ఎఫ్. అభ్యర్థి కె. ఎల్. నరసింహారావు ఒక బహిరంగ సభలో మాట్లాడటానికి లేవగానే ప్రజలు గల్లంతు చేయటం మొదలు పెట్టారు: హంగరీలో జరిగిన హత్యాకాండ ఫలితంగా చనిపోయిన 25 వేల మందికి ముందు జోహారు లర్పించి ఉపన్యాసం ప్రారంభించవలసిందని వారాయనను కోరారు.

గొడవ చెయ్యటం మానివేసి ఇచ్చిన ప్రశ్నలు వేయదలుచుకుంటే వేయమని శ్రీ నరసింహారావు సభికులకు విజ్ఞప్తి చేశారు. అప్పుడు వారు పోయిన సారి ఎన్నికంటే తాను చేసిన పనులేవో తెల్పవలసిందని పట్టుబట్టారు. ఈ గల్లంతులో ఉపన్యసించటానికి వీలు కలుగక శ్రీ నరసింహారావు వెళ్లిపోవలసి వచ్చింది.

విశ్వనాథ పల్లిలో శ్రీ శీలం సత్యం అనే కమ్యూనిస్టు నాయకుడు ప్రసంగించటానికి వెళ్ళినప్పుడు కూడా ప్రజలు అయనకు అవకాశం కలిగించ లేదు.

మరీ తక్కువ వేతనాల వారికే ముందు సహాయం

ఆ తరువాతనే ఇతరుల సంగతి: ఉద్యోగుల విజ్ఞప్తికి కేంద్ర ఆర్థికమంత్రి జవాబు

హైదరాబాదు, ఫిబ్రవరి 11: కనీస వేతనాలు తెచ్చుకునే ఉద్యోగులకు మొదట సహాయం చేయడమే తమ ఉద్దేశమనీ, చిన్నఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే సహాయం చెయ్యాలని సంకల్పించిందనీ ఈ నెల 8 న గుంటూరులో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలనూ, కరువు భత్యమూ, ఇప్పించవలసిందిగా కేంద్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి ఒక రాయబారివర్గం గుంటూరులో విజ్ఞప్తి చేసింది.

ఆంధ్ర సచివాలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. బుచ్చిరాజు, హైదరాబాదు కేంద్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. గోవిందరాజులు పిళ్ళై, ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఆకెళ్ళ సూర్యనారాయణ గుంటూరులో ఈ నెల 8 న నేడిన కేంద్ర ఆర్థికమంత్రిని కలుసుకుని ఈ విజ్ఞప్తిని సమర్పించారు.

ఒకేబకరకం పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఒకేపద్ధతి వేతనాలను ఇప్పించడం న్యాయమనీ, ధరలు విపరీతంగా పెరిగిపోయినందువల్ల ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ కేంద్ర ప్రభుత్వ ఆర్థికమంత్రికి ఈ రాయబారవర్గం వివరించింది.

ఉద్యోగులవల్ల కేంద్రమంత్రి పానుగంటి ఎల్లప్పటికీ చాలా. కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు చాలా తక్కువనీ, ఒక్కొక్క ఉద్యోగికి రు 1 చొప్పున ఎక్కువ [illegible] కోటు కేటలాగ్‌లో, ప్రభుత్వ ఆర్థికస్థితి క్షీణించి ఉన్నప్పటికీ [illegible] తెలిసినప్పటికీ, ఈ విషయమై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం చేసేముందు రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకోవలసి ఉంటుందనీ కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం లభిస్తే తక్కువ జీతాలు తీసుకునే బంట్రోతులకూ, పోలీసులకూ ఉపాధ్యాయులకు ప్రధానంగా సహాయం జరుగుతుందని కూడా కేంద్రమంత్రి అన్నారట.

పైన వివరించిన మూడు తరగతుల వారి స్థితి కంటే గుమాస్తాల స్థితి భిన్నంగా లేదని కేంద్రమంత్రికి రాయబార వర్గం వివరించారు.

కనీస వేతనాల వారికి మొదట సహాయం చెయ్యాలని తమ అభిప్రాయమని కేంద్రఆర్థికమంత్రి చెప్పారని తెలిసింది.

ఆ తరువాతే గుంటూరు నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో శ్రీ కొత్తి రఘురామయ్య అధ్యక్షతన జరిగిన సభలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రసంగించారు. మంత్రికి శ్రీ ఆకెళ్ళ సత్యనారాయణ స్వాగతం చెప్పారు. ఉద్యోగుల వేతనాల సమస్య చాలా క్లిష్టమైనదే అయినా, సాధ్యమైనంతత్వరలో ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర మంత్రిఅన్నారు. చిన్నఉద్యోగులకు ముందుసహాయంచేస్తామన్నారు.

శ్రీ యు. గు. లు. రఘు [illegible] ఆంధ్ర [illegible] తరుపున శ్రీ ఎస్. బుచ్చిరాజు వందన సమర్పణ చేశారు.

ఇజ్రేల్ పరతుల నిరాకరణ

(1 వ పేజీ తరువాయి)

సుర్భ్యం. అదీకాక సమితి ధర్మాలను నిల్పవలసిన అవసరంకూడా ఇందులో వుంది. ఈజిప్టు సమితిధర్మాలను పాలించగలదని, పాలిస్తానని మాట ఇచ్చింది. 1949 యుద్ధవిరమణసంధి పాలిస్తానంది. కాని ఇజ్రేల్ మాత్రం పరతులు పెడుతోంది. తననైఖరి ఏమో స్పష్టం చెయ్యటంలేదు. ఈజిప్టుమీద దండయాత్ర సాగించి, దాడిచేసి, ఆక్రమించుకొని తూర్పుని, కదలక, తినకు హామీలుఇస్తే, కదులుతానంటోంది. ఇది న్యాయంకాదు. ఈజిప్టును వంచి, ఇజ్రేల్ మాట వెనిగించడం సమితి ధర్మమూ కాదు, న్యాయవిధీ అవుతుంది. ఈతిగాదాలో ఒకపక్షం సమితితో సహకరించి, ఇంకో పక్షం సహకరించకపోతే పనిజరగదు. ఇజ్రేల్ సహకారం లభించకపోవడం వల్ల పని మందిపడుతున్నది.

డలెస్‌తో ఇజ్రేల్ రాయబారి చర్చ

వాషింగ్టన్, ఫిబ్రవరి 11: ఈజిప్టులో గాజాలోనుంచి, అకాబా ప్రాంతంనుంచి ఇజ్రేల్ సైన్యాలను తొలగించడానికి, ఆకాశం పెట్టిన పరతులను కొంతవరకు తీర్చడానికి అమెరికా పూనిక వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికాలో ఇజ్రేల్ రాయబారి నేడు శ్రీ డలెస్‌ను కలుసుకోగా, ఆయనమాటల సందర్భంలో ఈసూచనలు చేసినట్లు తెలియవస్తున్నది.

ఇజ్రేలీరాయబారి శ్రీ ఎబాన్ నేడు శ్రీ డలెస్‌తో 70 నిముషాలసేపు మాట్లాడారు. ఈసమావేశంలో ఏమి నడిచిందీ ఎవ్వరూ చెప్పడంలేదు. కాని గాజాను గురించి, అకాబా ప్రాంతాన్ని గురించి తగాదారాకుండా వ్యవహారాన్ని పరిష్కరించుకోడాన్ని గురించి మాటలు నడిచినట్లు శ్రీ ఎబాన్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ సమావేశాల సందర్భంలో శ్రీ డలెస్ చేసిన సూచనలు ఇవిగా భావిస్తున్నారు. (1) అకాబా సింగు శాఖలో అన్ని నౌకలు స్వేచ్ఛగా తిరగవచ్చునని అమెరికా ప్రకటిస్తుంది. అట్టి వాదాన్ని బలపరుస్తుంది. (2) గాజాలో సమితి బలాలు అధికంగా నిలవట్లుచేసి, అక్కడినుంచి ఈ జిప్టు ఉద్దతి సాగకుండా హామీలు ఇస్తుంది.

శ్రీ ఏబాన్ ఈ ప్రతిపాదనలను తమ ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

అస్సాం తంతితపాలా ఉద్యోగుల సమ్మె

భత్యాలు ఇవ్వనందుకు

గౌహతి, ఫిబ్రవరి 11: ప్రభుత్వం ఎవో కొన్ని భత్యాలు ఇవ్వ నిరాకరించినందుకు నిరసనగా తంతి తపాలా శాఖ ఉద్యోగుల రాష్ట్రీయ మండలి సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రకారం రాత్రి సరిగ్గా గం 12 లకు తంతి, టెలిఫోన్ ఉద్యోగులు తమ పనులు మానుకుని కార్యాలయాలలోంచి బయటకు నడిచారు. కొద్దిమంది ఉన్నతోద్యోగులు మాత్రం పనులు మామూలు ప్రకారం నిర్వహించారు.

తపాలా విభాగానికి చెందిన ఉద్యోగుల సమ్మెరేపు ఉదయం ప్రారంభమవుతుంది. రాష్ట్రంలోని ఇతర కేంద్రాలలో కూడా రాత్రి, సమ్మె ప్రారంభమైంది, లేదని ఇంకా తెలియలేదు. సమ్మెలో మొత్తం 6 వేలమంది ఉద్యోగులు పాల్గొనవచ్చునట.

అసలు ఈ సమ్మె 10 వ తేదీ అర్ధరాత్రికి ప్రారంభం కావలసింది. కానీ మరొక రోజు వ్యవధి ఇస్తే ఉద్యోగుల కోరికలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించ వచ్చునని ఇవాళ రాత్రి వరకూ వాయిదా వేయవలసి వచ్చిందని రాష్ట్రమండలి కార్యదర్శి శ్రీ పి. సి. కలితి చెప్పారు. జాతీయ తంతి తపాలా శాఖ ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గ సభ్యుడు ఒకరుకేవలం ఇక్కడికి వచ్చి స్వయంగా పరిస్థితులను పరిశీలించి సమ్మెను నిర్వహిస్తారు.

సమ్మె మూలంగా రాష్ట్రానికి జేరోలోని ఇతర ప్రాంతాలతో కలతంతి, టెలిఫోన్, సౌకర్యాలు బాగా దెబ్బ తింటాయి.

భద్రతామండలిలో వీటోకు పరిమితి

సెనెటర్ నోలండ్ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 11: అంతర్జాతీయమైన తగాదాల్లో ఇరుకొన్న ఏ దేశానికిగాని భద్రతా సంఘంలో వీటో అధికారం లేకుండా వుండే ఏర్పాటును చెయ్యాలని అమెరికాలోని అభివృద్ధి నిరోధకవర్గం నాయకుడు సెనెటర్ శ్రీ విలియంనోలండు నేడు ఒక సూచన చేశారు.

ఇటువంటి ఏర్పాటును చేసినప్పుడు, రష్యా సమితిలోంచి బైటికొలగితే, అది అట్లా జరగడమే మంచిదన్న భావాన్ని కూడా శ్రీ నోలండ్ ఈ సందర్భంలో వ్యక్తంచేశారు. కొరియాలోను, హంగరీలోను జరిగినదాన్ని మాచిన అవమానం, తెలుసు, రష్యా లేకుండా మంచిదే సమితి బాగా నడుస్తుందన్న భావం కల్గుతున్నదని ఈయన అన్నారు.

నాగార్జునసాగర్ నిర్మాణంలో మాంద్యం

(1 వ పేజీ తరువాయి)

చాలా ఎక్కువగా ఉన్నందువల్ల మళ్ళీ టెండర్లను పిలిచారు.

కార్మికవాడలో ఆసుపత్రి

ప్రాజెక్టు నిర్మాణస్థలంవద్ద ఉన్న కార్మిక వాడలో జనవరి 5 వ తేదీ నుంచీ తాత్కాలిక ఆసుపత్రి ఒకటి పనిచేస్తున్నది.

ప్రభుత్వ ఉద్యోగులకూ, పనివారికీ 500 నివాస గృహాల నిర్మాణం పూర్తి అయింది. మార్చిలోగా మరో 8 వందల ఇళ్ళను నిర్మించేపని జరుగుతోంది.

అనిహడలకు నీటి సప్లయి ఏర్పాటయింది. విద్యుచ్ఛక్తి సౌకర్యంకూడా ఏర్పాటు చేశారు. ఏప్రిల్ నాటికి మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి నాగార్జునసాగరం ప్రాజెక్టు స్థలానికి సప్లయి అవుతుందనుకుంటున్నారు. నదికి రెండువైపులా తింతి, తపాలా సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఎడమవైపున ఈసౌకర్యాలను విస్తృతం చేసేపని జరుగుతోంది.

రైలుమార్గం

రైలుమార్గం వేసేపని ఏప్రిణరైల్వేయాజమాన్యాన ప్రారంభమయింది. ఎనిమిదవ మైలువరకూ మట్టిపోతపనిలో నూటికి తొంభయివంతులు పూర్తి అయింది. మిగతా మూడు మైళ్ళపని జరుగుతోంది. 'డామ్' నిర్మాణానికి అవసరమైన తివ్వంపని జరుగుతోంది. నదిలో ఇసివరకు మట్టికట్టవేసిన ప్రాంతంలో జూన్‌లోగా నిర్మాణం జరపాలని నిర్ణయించారు.

నదినీరు వంతెనకు ఉండవలసిన 32 స్తంభాలలో 27 నిర్మాణంలో ఉన్నవి. మార్చినాటికి వంతెన నిర్మాణం పనిని పూర్తిచేసి, పాదచారులను మాత్రం వంతెనమీదుగా పోనిచ్చే ఏర్పాటు చెయ్యాలని సంకల్పించారు. వంతెన మీదనుంచి మోటారుకార్లను కూడా అక్టోబరునాటికి వెళ్ళనివ్వవచ్చునని కొంటున్నారు.

సిబ్బంది కొరత

ఈ ప్రాజెక్టు పనికి మంజూరు చేసిన ముగ్గురు సూపరింటెండింగు ఇంజనీర్లకు గాను ఇద్దరూ, పదహారుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకుగాను 15 గురూ, 60 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకుగాను 29 మందీ, 213 గురు జూనియర్ ఇంజనీర్లు 120 మంది సూపర్వైజర్లూ డిసెంబరు ఆఖరువరకూ పనిచేశారు.

జనవరిలో 19 మంది అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం నియమించగా వారిలో కొద్దిమంది మాత్రమే పనిలో చేరారు. వారందరూ పనిలోచేరితే అసిస్టెంట్ ఇంజనీర్ల కొరత కొంత తగ్గుతుంది.

జూనియర్ ఇంజనీర్లూ, సూపర్వయిజర్లూ చాలడంలేదు. ఈ ఉద్యోగాలలో కొత్తవారిని అదనంగా ప్రభుత్వం నియమించలేదు. తగినంతమంది యీ ఉద్యోగాలకు దొరకడంలేదు.

సాంకేతిక ప్రవీణులు సమస్య ఇట్లా వుండగా యీ పనికి 82 మంది అప్పర్ డివిజన్ గుమాస్తాలు కావలసి ఉండగా 36 గురే ఉన్నారు. ఉద్యోగంనుంచి విరమించి విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులలో కొందరిని అప్పర్ డివిజన్ గుమాస్తాలుగా జనవరిలో నియమించడం జరిగింది. కార్మికులలో వేతనాల మార్పులేమీ జరగలేదు.

విమానాశ్రయం స్థలం సమస్య

నాగార్జున సాగరం ప్రాజెక్టు నిర్మాణస్థలం వద్ద విమానాశ్రయం నిర్మించడానికి ఏది తగినస్థలమో చెప్పవలసిందిగా మదరాసు విమానాశ్రయాధికారిని ప్రాజెక్టు నిర్వహణ సంస్థ సలహా అడిగింది. స్థలాన్ని తాను పరిశీలించేలోగా 'సర్వే' పని పూర్తి చేసి తగిన స్థలాన్ని సూచిస్తానని ఆయన తెలియచేశారు.

నదికి ఎడమవైపున ఒకచోట కుడివైపున నాగార్జున సాగరం నుంచి నాగార్జున కొండకు వెళ్ళే దారిలోనూ విమానాలు దిగడానికి అనువైన స్థలాల 'సర్వే' జరుగుతోంది. ఈపని పూర్తికాగానే విమానాశ్రయం నిర్మించవలసిన స్థలనిర్ణయం జరుగుతుంది.

కలరావ్యాధి కారణంగా వంతెనపని 'డామ్' పునాదుల తివ్వకంపని, భవనాల నిర్మాణంపని 15 రోజులు దెబ్బతిన్నది. నదికి కుడివైపున పనిచేస్తున్న రెండువందల మంది కార్మికులూ పని వదలిపెట్టి వెళ్ళిపోయినారు. అయితే వెన్నుడి వెన్నుడిగా మళ్ళీ తిరిగి వస్తున్నారు.

కుడికాలవ దర్యాప్తు

కుడికాలవ 52 వ మైలుదాకా వివరమైన దర్యాప్తు జరిగింది. మరి మూడు సబ్ డివిజన్లు మంజూరయినవి. 134 వ మైలుదాకా వివరమయిన దర్యాప్తు జరుగుతుంది. భూసార పరిశోధనలు ప్రయోగశాలలో జరుగుతున్నవి.

కాలవ తవ్వకంకోసం కొండలను తొలిచేపని కొనసాగుతోంది. ఎడమవైపు కాలవ 20 వ మైలునుంచి 38 వ మైలుదాకా వివరమయిన దర్యాప్తు జరుగుతోంది.

జూనియర్ ఇంజనీర్ల నివాసగృహాలు ఎనిమిదీ, అప్పర్ డివిజన్ గుమాస్తాల ఇళ్లు ఏడూ లోయర్ డివిజన్ గుమాస్తాల యిళ్ళు పదహారూ, బంట్రోతుల నివాసగృహాలు పద్నాలుగూ డివిజనుకు అప్పగించడానికి పూర్తిలయినవి. వాటిలో సిబ్బంది చేరారు. సబ్ డివిజనల్ ఆఫీసరూ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇళ్ళూ, డివిజన్ ఆఫీసూ, వస్తువులను నిలవచేసే కేంద్రానికి శాశ్వత భవనం, 'ప్రాజెక్టు హవాస్', మరియు దగ్గర కెట్టింగ్ లాజారెటరీ నిర్మాణం జరుగుతున్నవి. ప్రాజెక్టు సిబ్బందికి నివాసగృహాల నిర్మాణంకూడా మంజూరయినది.

పురపాలకసంఘాలకు టోల్‌గేటు పన్ను బదిలీ

ప్రభుత్వ పరిశీలనలో ఉందని స్థానికసంస్థలమంత్రి ప్రకటన

భువనేశ్వరం, ఫిబ్రవరి 11: పురపాలకసంఘాలకు టోల్ గేటు పన్ను వెళ్లించే విధానం తిరిగి అమలుజరపాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్థానికసంస్థలమంత్రి శ్రీ కౌసు బ్రహ్మానందరెడ్డి పురపాలకసంఘం సమర్పించిన వినతిపత్రానికి సమాధానం చెబుతూ జవాబిచ్చారు.

మంత్రి రాగానే పురపాలకసంఘ సభ్యులు, అధ్యక్షులు ఆయనకు స్వాగతం చెప్పి వినతిపత్రం సమర్పించారు. దానిలో ఇలావుంది: "ఈ పట్టణంలోని రేవును అభివృద్ధిపరచిరవాణా సౌకర్యాలను బాగుచెయ్యాలి. విశాఖపట్టణంనుంచి విజయనగరానికి ఈఊరు మీదుగా రైల్వేలైను వెయ్యాలి. పట్టణానికి కావలసిన అవసరాలను తీర్చుకునేనిమిత్తం టోల్ గేట్ పన్ను తిరిగి ఇప్పించే ఏర్పాటు చెయ్యాలి."

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలాఅన్నారు: "టోలుగేటు పన్నును, ప్రభుత్వం కనీస ఫారందాకా ఉచిత విద్యాసౌకర్యాలు ఏర్పాటు చెయ్యటానికి వినియోగిస్తుంది. అయితే ఇప్పుడీ పన్నును తిరిగి పురపాలకసంఘాలకు ఇవ్వాలని అనుకుంటున్నాం. తాలూకాలో పరిశ్రమలు, వాణిజ్యం బాగా అభివృద్ధిచెందేందుకు నాకు వీలైనసహాయం తప్పకుండా చేస్తాను. నివినపద్ధతులలో చేపల పరిశ్రమను అభివృద్ధిపరచుకోవటం ఈతాలూకాలో ముఖ్యంగా చేయవలసిన పని. ప్రభుత్వం ఈ విషయానికి సంబంధించిన సూచనలను త్వరలోనే పరిశీలిస్తుంది."

ఎన్నికలగురించి మాట్లాడుతూ శ్రీ పి. వి. జి. రాజును మంత్రి తీవ్రంగా విమర్శించారు. గతంలోవున్న అనుభవాన్ని పురస్కరించుకుని కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. వి. కృష్ణరావునే బలపరచవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అహమ్మదాబాద్ దినపత్రికల నిలుపుదల

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 11: మామూలు పరిస్థితి తిరిగి నెలకొనేవరకు, తమ నాలుగు దినపత్రికల ప్రచురణను తాత్కాలికంగా నిలిపివేస్తూ, వీటియజమానులు యివాళ ఒక ప్రకటనచేశారు. ఈ పత్రికలలో పనిచేస్తున్న ఆరువందల మంది ఉద్యోగులు గత శనివారంరోజున సమ్మె జరిపారు.

సమ్మె చేస్తామన్న సమాచారాన్ని ముందుగా తెలియజేయకుండా, యిక మీదట యిలాంటి సమ్మెలకు పూనుకోమని, ఉద్యోగులు లిఖితపూర్వకంగా ఒక పత్రాన్ని వ్రాసియిచ్చి, "తక్షణం" పనిలో ప్రవేశించాలని, ఈ పత్రికల యజమానులు ఉద్యోగులనుకోరారు.

'నవజీవన్' ప్రెస్ కార్మికులలో 18 మందిని తొలగించినందుకు, తమ సానుభూతిని తెలియజేస్తూ యీ ఆరువందల మంది ఉద్యోగులు గత శనివారంరోజున సమ్మెచేశారు. వీరిలో ప్రతికారచయితలుగూడా ఉన్నారు. నవజీవన్ ప్రెస్‌లో మహాత్మా గాంధీ ప్రారంభించిన 'హరిజన్' పత్రిక యిదివరలో ప్రచురితమయ్యేది.

తాము నిన్ననే పనిలో చేరటానికి వెళ్ళామనీ, అయితే కార్మిక నాయకులతో పత్రికల యజమానులు కొన్ని సాగిస్తున్న చర్చలు పూర్తి అయ్యేవరకు పని ఆరంభం కానట్లు యజమానులు తెలియజేశారని, యీప్రెస్ కార్మికులు యినాళ్ళ బకప్రకటన చేశారు.

యజమానులు కోరిన విధంగా లిఖితపూర్వక హామీనాని యివ్వటానికి ప్రెస్ కార్మికులు నిరాకరించినందువల్ల కార్మికులు యజమానుల మధ్య ఈ సాయంత్రం ఆరంభమైన రాయబారాలు విఫలం అయినట్లు తెలుస్తున్నది.

వరంగల్ గీత సత్యాగ్రహం

నిన్న, ఇవాళ 50 మంది స్త్రీల అరెస్టు

వరంగల్లు, ఫిబ్రవరి 12: హైదరాబాదు మాజీ ఉపమంత్రి శ్రీ రాజలింగం, వారి భార్య శ్రీమతి లలితాదేవి, గీత పనివారల సత్యాగ్రహంలో పాల్గొనాలని వుద్దేశిస్తున్నారు. ఈసంగతి శ్రీ రాజలింగం నేడు మావి లేఖద్వారా చెప్పారు.

వారు నేడు జైలులో సత్యాగ్రహులను కలుసుకొని మాట్లాడారు.

ఈ సత్యాగ్రహంలో నిన్న ఇవాళ మొత్తం 50 మంది స్త్రీలు అరెస్టయినారు. ఇవాళ ఉదయం 30 మంది స్త్రీలు ఊరేగింపుగా రాగానే వారిని అరెస్టు చేశారు.

ఆ బ్యారీ చట్ట పరిధిగల సంఘం నియమించాలని సత్యాగ్రహులను విడుదల చేయాలని జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి ప్రభుత్వాన్ని కోరారు.

కాశ్మీర్ సమస్య

భారత పాకిస్తాన్లకు సిలోన్ప్రధాని విజ్ఞప్తి

కొలంబో, ఫిబ్రవరి 12: కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరుతూ భారతదేశం, పాకిస్తాన్‌లకు శ్రీలంక ప్రధానమంత్రి శ్రీ బండారనాయకే ఉత్తరాలు వ్రాసినట్లు ఇక్కడి అధికార వర్గాలవారు చెబుతున్నారు.

శ్రీ బండారనాయకే యీ సమస్య సద్భావంగా పరిష్కారం కావడానికి పనిచేయవలసిందిగా భారతదేశంలో తీవ్ర విమర్శకు గురి అయింది.

బ్రిటిష్ ప్రధానితో, జరిపినచర్చల్లో శ్రీమతి విజయలక్ష్మి, యీ అంశాలను ప్రస్తావించి ఉండటం తప్పనిసరి, యీ సంప్రదింపుల పర్యవసానంగా, కాశ్మీర్‌పట్ల, యిక్కడ పరిణామాలకు అవకాశం ఉన్నదనీ రాజనీతిజ్ఞులు భావిస్తున్నారు.

కాశ్మీర్ అభివృద్ధి

నూరురెట్లు మెరుగైందని ఆస్ట్రేలియాప్రతినిధి భావం

శ్రీనగర్, ఫిబ్రవరి 11: జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాలలో, పది సంవత్సరాల నాటికంటే ప్రస్తుత పరిస్థితులు వందరెట్లు మెరుగుగా ఉన్నాయని సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ పత్రిక (ఆస్ట్రేలియా) ప్రత్యేక ప్రతినిధి శ్రీ సిడ్నీ మారిస్ బీ యిక్కడి ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

వీరు కాశ్మీర్ లోయలో విస్తృతంగా పర్యటించి, అక్కడ కొనసాగుతున్న వివిధ అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించారు.

రాష్ట్రంలో ఎలాంటి తీవ్రత గోచరించటం లేదనీ, నీటివనరులు, విద్య, రహదారి సౌకర్యాలు తదితర అభివృద్ధి పథకాల నిర్వహణలో ప్రభుత్వం, నిమగ్నమై ఉన్నట్లు కనిపిస్తున్నదని శ్రీ మారిస్బీ చెల్లడించారు.

ప్రపంచానికి సంబంధం లేకుండా విసరివేసినట్లు ఉన్న యీ ప్రాంతంలో యిప్పటివరకు సాధించిన యీ అభివృద్ధి చర్యలు తనను ముగ్ధుణ్ణి చేశాయని గూడా వీరన్నారు.

వీరింకా యిలా చెప్పారు.

"నేను అనేక గ్రామాల్లో సంచరించాను. అంతా ప్రశాంతంగా ఉన్నది.

"కుల, మత విభేదాలు నాకెక్కడా పొడగట్టలేదు. హిందువులు, మహమ్మదీయులు, సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులు, అంతా సామరస్యభావంతో జీవిస్తున్నారు.

పశ్చిమ గోదావరి గీతపనివారి సంఘం

పాలకొల్లు, ఫిబ్రవరి 7: పశ్చిమ గోదావరిజిల్లా మాజీ కల్లుగీత పనివారి సంఘ సర్వసభ్య సమావేశం ఇక్కడి అగ్రహారపల్లివారి సత్రంలో శ్రీ దింపనబోయిన శుక్రాచార్యులు అధ్యక్షతన జరిగినది. పలువురు ఎన్నికలలో తాము అవలంబించవలసిన వైఖరిసరించి ప్రసంగించారు. కాంగ్రెసుపట్ల మాజీ కల్లుగీత పనివారు అవలంబించ వలసిన వైఖరిపై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. (స్వ. వి.)

పశ్చిమ జర్మనీ పునరాయుధం జర్మనీ ఏకీకరణకు అడ్డు

అడినోవర్‌కు రష్యాప్రధానిబుల్గానిన్ హెచ్చరిక

మాస్కో, ఫిబ్రవరి 12: పశ్చిమ జర్మనీలో పునరాయుధం చేయడంవల్ల జర్మనీ ఏకీకరణ సమస్య వెనక్కుపోతున్నదని రష్యా ప్రధానమంత్రి శ్రీ బుల్గానిన్ పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ అడినోవర్‌కు గత వారంలో వ్రాసిన ఉత్తరంలో పేర్కొన్నట్లు మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

రష్యా-జర్మనీల మధ్య సంబంధాలు గూడా అనుకున్నంతగా బాగుపడలేదని ఈ పరిస్థితి తమకు అసంతృప్తికరంగా వున్నదని గూడా ఇందులో శ్రీ బుల్గానిన్ విశదం చేశారు. జర్మనీ, రష్యాల మధ్య సరియైన సంబంధాలు ఏర్పడడం వల్ల ఐరోపాలో శాంతికి దోహదం లభిస్తుంది. జర్మనీ ఏకీకరణంగూడా సాధ్యమౌతుంది అన్నారు.

జర్మనీ ఏకీకరణకు సహాయం చెయ్యడానికి రష్యా సిద్ధంగా వున్నట్లు గూడా శ్రీ బుల్గానిన్ ఇందులో పేర్కొన్నారు. అయితే తూర్పు జర్మనీని ఒక రాజ్యంగా పశ్చిమ జర్మనీ గుర్తించేదాక ఈ ఏకీకరణం అసాధ్యం అని చెప్పారు.

ఈ ఉత్తరాన్ని గతవారంలో బాన్‌లోని రష్యా రాయబారి శ్రీ స్మిర్నోవ్ పశ్చిమ జర్మనీ ప్రధానమంత్రికి అందజేశారు. ఇందులో ఇంకా ఇట్లా వుంది: ప్రపంచంలో కొన్ని రాజ్యాలు పశ్చిమ జర్మనీని జర్మనీ ప్రజలకు విరుద్ధంగా దురాక్రమణాత్మకమైన యుద్ధంలోకి దింపాలని చూస్తున్నాయి. అణుశక్తి యుద్ధానికి పశ్చిమ జర్మనీని ప్రధాన స్థావరంగా మారుస్తున్నాయి. ఇటువంటి పద్ధతులను ప్రోత్సహించడంవల్లగాని, ప్రజలకు స్వే

రాష్ట్రంలో జైళ్ల నిర్వహణ ఖర్చులో కొద్దిగా అదా

ఉద్యమాలేవీ లేనందున ఖైదీల సంఖ్య తగ్గుముఖం

హైదరాబాదు, ఫిబ్రవరి 12: రాష్ట్రంలో సత్యాగ్రహాలూ, రాజకీయోద్యమాలవంటివేమీ జరగనందువల్ల 1955-56 వ సంవత్సరంలో జైళ్ల నిర్వహణపద్దున తక్కువ ఖర్చయిందని రాష్ట్రప్రభుత్వ జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరల్ నివేదిక వివరిస్తున్నది.

జైళ్లలోని ఖైదీల సంఖ్య తగ్గింది. ఆహారధాన్యాల ధరలుకూడా తగ్గినవి. ఈపద్దున ఖర్చు తగ్గడానికి ఇవికూడా కొంతివరకూ కారణమయినవి. జైళ్ళ నిర్వహణ పద్దున 1954-55 లో రు 21, 24, 148 ఖర్చయినది. 1955-56లో రు 20, 75, 545 ఖర్చయినది. పబ్లిక్ వర్క్సుశాఖ నిర్మిస్తున్న భవనాల ఖర్చూ, ఇంగ్లండులోఅయ్యే ఖర్చులూ ఈ మొత్తంలో చేరలేదు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాష్ట్రంలోని జైళ్లన్నింటిలోనూకలిపి మొత్తం 5,194 మంది ఖైదీలున్నారు. ఈ సంవత్సరం మొత్తం 94,465 మంది ఖైదీలు జైళ్లకు వచ్చారు; 94.377 మంది ఖైదీలు విడుదలయినారు. సంవత్సరానికి రాష్ట్రంలోని జైళ్లన్నింటిలోనూ కలిసి 5192 మంది ఖైదీలున్నారు.

అప్పీళ్ళు చేసుకోకుండా సెషన్సు కోర్టుల శిక్షల ప్రకారం ఈ సంవత్సరం మొత్తం 35,613 గురు మగఖైదీలూ. 1,781 మంది ఆడఖైదీలూ జైళ్ళకు వచ్చారు. ఇట్లా వచ్చిన ఖైదీలలో విశాఖపట్టణం జిల్లానుంచి ఎక్కువ మంది ఖైదీలువచ్చారు; ఆ జిల్లానుంచి ఈ విధంగా మొత్తం 2475 మంది ఖైదీలు జైళ్ళకువచ్చారు.

అప్పీళ్ళ పర్యవసానంగానూ శిక్ష తగ్గింపు నిబంధనలూ, ప్రభుత్వ ఉత్తరువూ తదితర కారణాలవల్ల మొత్తం 51,895 మంది ఖైదీలు విడుదలయినారు 7 గురు ఖైదీలకు ఉరిశిక్ష విధించారు. జైళ్లనుంచి అయిదుగురు తప్పించుకుపోయినారు. జైళ్లల్లో ఉండగా 35 మరణించారు.

మద్యనిషేధ చట్టంప్రకారం 1954 లో 8778 మంది అరెస్టుకాగా 1955లో 7089 మంది అరెస్టయినారు.

14 సంవత్సరాల లోపు వయస్సు ఖైదీలు 1954 లో మొత్తం 21 మంది ఉండగా 1955 లో వీరిసంఖ్య 21 కి పెరిగింది. 1954 లో మొత్తం 45 మందికి మరణశిక్ష, 78 మందికి యావజ్జీవితశిక్ష విధించారు. 1955 లో మొత్తం 45 మందికి మరణశిక్ష, 111 మందికి యావజ్జీవితశిక్ష విధించారు. పదిసంవత్సరాలకంటే ఎక్కువ జైలుశిక్ష ఈ సంవత్సరం ఎవరికీ విధించలేదు.

1954 లో మొత్తం 20 మంది యువకులను జైళ్ళకు పంపగా 1955 లో 51 మంది యువకులను జైళ్ళకు పంపారు. జైళ్ళల్లో ఖైదీల ప్రవర్తన ఈ యేడు సంతృప్తికరంగా ఉన్నది. మతబోధన విద్యాబోధన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. 103 గురు ఖైదీలకు సత్ప్రవర్తన ధృవపత్రాలను ఇచ్చారు.

జైళ్ల నిర్వహణ వ్యవహారాల సలహా మండలి ఈ సంవత్సరం మొత్తం 9 సార్లు సమావేశమయింది. 86 మంది ఖైదీల శిక్షలను తగ్గించాలన్న ప్రతిపాదనలు ఈ మండలి పరిశీలనకురాగా 11 మంది ఖైదీల శిక్షలను తగ్గించాలని మండలి సిఫారసు చేసింది. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించారు.

స్టేషన్ మాస్టర్ల సత్యాగ్రహం

గుడివాడ, ఫిబ్రవరి 5: బెజవాడ-బందరు, గుడివాడ-భీమవరం బ్రాంచి మార్గాలలో ఉన్న స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ మాస్టర్లు ఇక్కడ శ్రీ ఎస్. వి. రాఘవరాజు అధ్యక్షతను సమావేశమై, యీ నెలలో వేతనాల సత్యాగ్రహం జరపడానికి తీర్మానించారు. తమ వేతనాలు పెంచాలని, సౌకర్యవసతి విద్యా సౌకర్యాలు కలుగజేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం కూడా చేయడమైనది.

ఈ ఏడాది కార్యనిర్వాహకవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకొనడమైనది: శ్రీయుతులు టి. సదాశివరావు - అధ్యక్షుడు. ఎస్. వి. రాఘవరాజు, నజీరుద్దీన్ అహ్మద్ - ఉపాధ్యక్షులు. సేతురావు - కార్యదర్శి. మరికొందరు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. (స్వ. వి.)

విద్యామంత్రికి ఉపాధ్యాయుల వినతి

గణపవరం, ఫిబ్రవరి 10: నిడుమర్రు, పిప్పర, నవాబ్‌పాలెం, మాధవరం, నల్లజర్ల, పెంటపాడు, కేంద్రోపాధ్యాయులు 400 మంది ఒక వినతిపత్రాన్ని విద్యామంత్రికి, శాసనసభ్యులకు, సమర్పించారు. జీతాల పెంపుదల గురించి స్పష్టమైన ప్రకటన రాకపోతే యీ నెల 14 న నిరాహారదీక్ష వహించి పాఠశాలల్లో తమ బోధన పాగిస్తామని అందులో పేర్కొన్నారు.

కాకినాడ ప్రభుత్వ పి. ఆర్. కళాశాలలో ఇటీవల ఆంధ్రాభ్యుదయోత్సవాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకటరావు ఉత్సవాలను తిలకించారు.



ఖమ్మంమెట్టులో ఇటీవల రామనామ సప్తాహం జరిగింది. కార్యక్రమాలలో గాయకులు, కళాకారులు, బాలబాలికలు పాల్గొన్నారు.

ఆరబ్ జాతీయత

విజయం సాధించి తీరుతామని నాసర్ ప్రకటన

కెయిరో, ఫిబ్రవరి 11: ఈజిప్టు తనలక్ష్యాన్ని సాధించాలంటే చాలా కష్టాలుపడాలి. అయినా అన్నికష్టాలు పడి ఆరబ్ జాతీయతకు విజయాన్ని సాధించడానికి ఈజిప్టు బద్ధకంకణమై వుంది అని అధ్యక్షుడు శ్రీ నాసర్ సిరియానుంచి వచ్చిన విద్యార్థిబృందంతో మాట్లాడుతూ అన్నారు.

ఆరబ్ రాజ్యాలకు అనుసరించడానికి రెండుమార్గాలు వున్నాయి. ఒకటి, పెద్దరాజ్యాల ఊతగింపులో చేరడం; బలహీనంగా ఉండటం; సామ్రాజ్యవాదానికి బానిసలం కావడం; ఇది తేలికమార్గం. రెండోది మన కాళ్ళమీద మనం నిలబడి మనలక్ష్యాలను సాధించుకోవడం; ఇది కష్టమయినమార్గం.

ఇప్పుడు సామ్రాజ్యవాదులు మనల్ని బెదర కొట్టాలని మనలో ఐకమత్యం పెంపొందకుండా చెయ్యాలని ఆలోచిస్తున్నారు, అందుకు ప్రయత్నం గూడా చేశారు. కాని వారి ప్రయత్నాలు, ఆలోచనలు విఫలం అయినాయి. ఆరబ్ రాజ్యాలలో ఐకమత్యం బలపడింది. ఆరబ్ జాతీయవాదం బలపడింది. జాతీయ వాదాన్ని ఈజిప్టుగాని సిరియాగాని బలపరుస్తున్నాయంటే, ఏదో రాజకీయమైన లాభాలను ఎంచి బలపరచడంలేదు, సామ్రాజ్య వాదుల కుట్రలనుంచి, ఆరబ్ రాజ్యాలను ఉద్ధరించడానికే బలపరుస్తున్నాయి.

శ్రీ ఐసెన్‌హోవర్ పశ్చిమ ఆసియా రక్షణ సిద్ధాంతాన్ని ప్రపంచించిన అనంతరం శ్రీ నాసర్ చేసిన మొదటి బహిరంగ భావప్రకటన ఇది. ఇందులో ఆయన ఆరబ్ జాతీయ వాదాన్ని నుతించారు.

ఐక్ పశ్చిమాసియా విధానం

డెమోక్రాట్ సెనెటర్ల ప్రాతికూల్యం

వాషింగ్టన్, ఫిబ్రవరి 11: శ్రీఐసెన్‌హోవర్ పశ్చిమఆసియా విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అమెరికా డెమోక్రాటిక్ పక్షం సెనెటర్లు శ్రీ విలియం ఫుల్‌బ్రైట్, శ్రీ జోసఫ్ ఎన్. మేహానీలు నేడు ప్రకటించారు.

శ్రీ ఐసెన్‌హోవర్ ఈ విధానాన్ని అంగీకరించడం అంటే, అమెరికాకాంగ్రెస్ తన అధికారాలను అధ్యక్షుడికి దత్తం చెయ్యడమే అవుతుందని, ప్రజలు ప్రభుత్వానికి వుండే హక్కులు, అధికారాలు అన్నీ రద్దయి పోతాయని వీరు వాదిస్తున్నారు.

నాలుగు ఆరబ్ రాజ్యాల అధిపతుల సమావేశం

అమ్మాన్, ఫిబ్రవరి 11: జోర్డాన్ రాజు హుస్సేన్, సౌదీ అరేబియా రాజు సౌద్, ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్, సిరియా అధ్యక్షుడు శ్రీ కువాట్లీలు ఫిబ్రవరి 23 న కెయిరోలో సమావేశంఅయి, అమెరికా సౌద్ రాజు పర్యటన వ్యవహారాలను గురించి చర్చిస్తారు.

హైదరాబాదు వార్తలు

హైదరాబాదు, ఫిబ్రవరి 11: మాజీ సైనికుల "పోలో" జట్టుకు కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావు రు 150 బిరాళం ఇచ్చారు.

* * *

ఫతే మైదానంలోనూ, సికిందరాబాదులోని పెరేడ్ గ్రౌండ్సులోనూ క్రీడాస్థలాలను నిర్మించే ఏర్పాటు చేయించవలసిందిగా కార్మిక శాఖ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుకు హైదరాబాదు హాకీ సంఘం కార్యదర్శి శ్రీ అహమ్మద్ మొహి ఉద్దీన్ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

* * *

మార్చి 15 వ తేదీన ఫతే మైదానంలో ఆంధ్రప్రదేశ్ చేతి పరిశ్రమల, చేనేతవస్త్రాల ప్రదర్శనకు గవర్నరు శ్రీ త్రివేది ప్రారంభోత్సవం చేస్తారు. ప్రదర్శనం మార్చి 15 వ తేదీనుంచి 30 వ తేదీవరకూ ఉంటుంది.

* * *

హైదరాబాదు పురపాలకసంఘం ఉద్యోగుల సమావేశం గత గురువారం జరిగింది. తమ సమస్యలను త్వరగా పరిష్కరించి, వేతనాలను ఎక్కువ చేసి, బకాయీలను త్వరగా ఇప్పించవలసిందిగా అధికారులకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

దొంగల స్వైర విహారం

మన రాజధానిలో పరిస్థితి

అసంఖ్యాకంగా చిల్లర నేరాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11: రెసిడెన్సీ బస్సుల నిలయంలో ఒక వ్యాపారస్థుని జేబును కత్తిరించి రు 490 కాజేసుండగా వెంకటేశ్వరరావు అనే పాతనేరస్థుణ్ణి సుల్తాన్ బజారు పోలీసులు అరెస్టుచేశారు.

హిమాయత్ నగరంలోని శ్రీ సయ్యద్ యాసిన్ అబ్బాస్ ఇంట్లో ఈ నెల 5 వ తేదీ రాత్రి దొంగలుపడి చేతిగడియారం, బంగారు తొడుగు పెన్సిలు మొత్తం రు 450 వస్తువులు ఎత్తుకుపోయినారు.

బొల్లారంలో నలుగురు అపరిచితులు దోవలో ఒకరిని అటకాయించారని బొల్లారం పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. కంటోన్మెంట్ ఆసుపత్రి చేరువలో ఇద్దరు ఈ వ్యక్తిమీద పడ్డారట. మరి ఇద్దరు సైకిళ్ళమీద అక్కడికి వచ్చి అతనిని కొట్టి రు 36 కాజేసుకు పోయినారని ఫిర్యాదు వచ్చింది. ఆ నలుగురికోసం పోలీసులు వెతుకుతున్నారు.

నల్లగండి హిందుస్తాన్ లాండ్ మాస్టరు మోటారు కారొకటి దిక్కూ దివాణం లేకుండా పోలీసులకు స్వాధీనమయింది. మోటారు కాగుమూద ఢిల్లీ రాష్ట్రంలో అనుమతి నమోదయిన సంఖ్య ఉన్నది. శ్రీరామచంద్రశర్మ పేరిట పురపాలక సంఘానికి అనుమతి ఋసుం చెల్లించిన వీటీ ఒకటి మోటారు కారులో ఉన్నది. దాని యజమాని కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిలోఫర్ ఆసుపత్రి ప్రాంతంలో అయిదు సంవత్సరాల బాలిక వంటినిండా నగలు ఎవరో ఎత్తుకు పోయినారు. పోలీసుల దర్యాప్తు జరుగుతున్నది.

సైకిళ్ల దొంగతనాలు

వీటిలోపాటు సైకిలు దొంగతనాలు కూడా ఇటీవల ఎక్కువయినవి. హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో ఇటువంటి నేరాలు వందలకొద్దీ జరిగినట్టు ఫిర్యాదులు వచ్చినవి.

జాగ్రత్త అనేదేమీ లేకుండా, నిర్లక్ష్యంగా కాలిబాటలపై సైకిళ్ళను వదిలేసి వెళ్ళడం పోలీసులకు చాలా ఆందోళన కలిగిస్తున్నది. పౌరులు అనుసరించవలసిన జాగ్రత్తలను పోలీసులు యెంతో ప్రచారం చేసినా, సైకిళ్ళ దొంగతనాలు జరుగుతునే ఉన్నవి. నిర్లక్ష్యంగా సైకిళ్ళను బాటలలో వదలి వెళ్ళడం ఇంకా యెక్కువగా జరుగుతు నే ఉన్నది. అందువల్ల రద్దీ యెక్కువగా ఉండే ప్రాంతాలలో సైకిళ్ళను నిలిపే స్థలాలనూ, కాపలాదారులనూ ఏర్పాటు చెయ్యాలని పోలీసులు ఆలోచిస్తున్నారు. ఇందుకు ప్రారంభంగా సిద్ధి అంబర్ బజారులో సైకిళ్ళను నిలిపే కేంద్రం ఒకదానిని ఏర్పాటు చేశారు. దుకాణాలలో వస్తువులు కొనుక్కోడానికి వెళ్లేవారు తమ సైకిళ్లను అక్కడ పెట్టి వెళ్లవచ్చు. అంగళ్ళ ప్రాంతాలలోకి సైకిళ్ళను తీసుకు వెళ్ళవద్దనీ అందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలలో సైకిళ్లను నిలవ జెబ్బవలసిందిగానూ పౌరులకు పోలీసులు సలహా చెపుతున్నారు.

బొంబాయి, ఫిబ్రవరి 11: ఎనిమిదవ అఖిలభారత తాతిబెల్లం పారిశ్రామికుల సమావేశం పశ్చిమ గోదావరిజిల్లా నిడదవోలులో ఫిబ్రవరి 17 నుంచి 19 వ తేదీవరకు మూడురోజుల పాటు జరుగుతుందని అఖిలభారతి ఖాదీ గ్రామోద్యోగబోర్డు తాటిబెల్లం సలహాదారు శ్రీ గజానన్ నాయక్ ప్రకటించారు.

శ్రీ కొల్లూరి సోమశేఖరశాస్త్రిగారికి శ్రీ మల్లంపల్లి వీరేశ్వరశర్మగారు తాము రచించిన యిందుమతి కృతి యిచ్చారు.

ప్రసిద్ధ కెనడానైద్యుడు డాక్టర్ నైల్డ్ పెన్‌ఫీల్డ్ ఈ నెల 9 వ తేదీన న్యూఢిల్లీలో భారత ఆరోగ్యశాఖమంత్రిణి శ్రీమతి అమృతకౌర్‌ను సందర్శించారు. కొలంబో ప్రణాళికక్రింద భారతప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఆయన ఇక్కడకువచ్చారు. ఎడమనుంచి: భారతదేశంలోని కెనడా హైకమీషనర్ శ్రీ ఎస్కార్ట్ రీడ్, శ్రీమతి అమృతకౌర్, డాక్టర్ నైల్డ్ పెన్‌ఫీల్డ్.

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న ప్రపంచబ్యాంకు నిపుణులసంఘం ఇటీవల ఎసన్‌సోల్ రైల్వే ఆవరణను పరిశీలించింది.

బొగ్గుగనుల ట్రిబ్యునల్ తీర్పు

సింగరేణి కార్మికులకు వర్తించదు

కొత్తగూడెం, ఫిబ్రవరి 6: అప్పీళ్ల విచారణసంఘం ఇచ్చిన తీర్పు సింగరేణికార్మికులకు వర్తించదనీ, వారిని నడిపిస్తున్న కమ్యూనిస్టు కార్మికసంఘం గనుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకొని, క్రిందికోర్టు తీర్పుపై అప్పీలు చేయమని హామీ ఇచ్చివున్నదనీ శ్రీ బి. పి. సిన్హా యీ నెల 3 న జరిగిన కార్మికసమావేశంలో చెప్పారు: శ్రీ పి. చలపతిరావు అధ్యక్షతవహించారు.

సభకు ముందు 500 మంది కార్మికులు రామవరంలో సైకిలు వూరేగింపు చేశారు. సభలో శ్రీయుతులు సి. హెచ్. సుబ్బారావు, టి. రాములు యం. షరీఫ్, రామలింగశాస్త్రి ప్రసంగించారు.

గని కార్మికుల జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ బి. సిన్హా ప్రసంగిస్తూ కమ్యూనిస్టులతో బంధం తెంపుకోవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఇతర పరిశ్రమలలోని కార్మికులతో తమ స్థితిగతులు పోల్చి చూసుకోవలసిందిగా కోరారు.

పాచిపెంట వద్ద బెబ్బులివద్ద

పాచిపెంట, ఫిబ్రవరి 7: నేటి ఉదయం గ్రామ పొలిమేరలలో బొబ్బలు పెట్టి వీధులలో పరుగులుతీసి ప్రజలను హైరానాపెడుతు చేసిన ఒక బెబ్బులిని వృద్ధులయిన పాచిపెంట జమీందారు కాల్చివంపారు. ఒక కుర్రవానిని అంతకు ముందు పులితిన పంజాలో కొట్టినందున అతనికి గాయాలు తగిలాయి.

రాజమండ్రి, ఫిబ్రవరి 8: శ్రీ ఆర్. బి. పెండ్యాల, "రాజమండ్రి టైమ్సు" అనే తెలుగువార పత్రికకు సంపాదకుడుగానూ ప్రచురణ కర్తగానూ తూర్పు గోదావరిజిల్లా మేజస్ట్రేటు వద్ద డిక్లరేషన్ యిచ్చారు.

జనాభాను, పంటను బట్టి పన్నులో ఆంధ్రకువాటా పెంచాలి

ఆర్థికవిచారణ సంఘానికి పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 11: ఎక్సయిజు పన్నుల రూపాన ఆంధ్రప్రదేశానుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఇప్పటికంటే ఎక్కువ మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌కు ఇవ్వవలసిందిగా ఆర్థిక విచారణ సంఘానికి, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులలో అనేక మంది విజ్ఞప్తి చేశారు.

"పార్లమెంటు సభ్యులు సమర్పించిన విజ్ఞప్తిపై సంతకాలు చేసిన వారిలో అన్ని రాజకీయ పక్షాలకు చెందిన వారూ ఉన్నారు. శ్రీయుతులు హరిశ్చంద్ర హౌడా, అహమ్మద్ మొహీఉద్దిన్, కిషన్ చంద్ రాజ బహద్దూర్ గౌడ్ ప్రభృతులు దీనిపై సంతకాలు చేశారు. విజ్ఞప్తిలో ఈ క్రింది విషయాలున్నవి. "దేశ జనాభాలో నూటికి 9 వంతుల జనాభా ఆంధ్రలో ఉన్నది. రాష్ట్రం అవసరాలకంటే ఎక్కువగా పంటలు ఇక్కడ పండుతవి. ప్రధానంగా కేంద్రప్రభుత్వ ఎక్సయిజు పన్నులు పడే పంటలు ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువ. దేశమంతటా పండే పంటలలో పదోవవంతు ఆంధ్రప్రదేశ్‌లో పండుతివనవచ్చు."

ఆదాయపు పన్ను తక్కువ

"ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఇంకా అభివృద్ధి చెందవలసి ఉన్నందున ఆదాయం పన్నుల పద్దున ఇక్కడ చాలా తక్కువ డబ్బు వసూలవుతుంది. ఈ రాష్ట్రంలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందినందువల్ల ఎక్సయిజు పన్నుల పద్దున ఎక్కువ డబ్బు వసూలవుతుంది."

"దేశంలో పండే మొత్తం పొగాకులో నూటికి 60 వంతులు ఆంధ్రప్రదేశ్‌లో పండుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయపుపన్ను పద్దున తక్కువ డబ్బు వసూలవుతుందనే సెపాన కేంద్రప్రభుత్వ పన్నుల ఆదాయంలో రాష్ట్రానికి తక్కువ వాటా ఇవ్వడం సబబు కాదు."

"బనాభా ఎంత? ఏయే పంటలు ఎంతెంత పండుతివనే అంశాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వ పన్నులవల్ల వచ్చే ఆదాయాన్ని ఆయా రాష్ట్రాలకు పంపిణీ చెయ్యాలి. పన్నుల వసూలు-వస్తువుల వాడకం అనేవి వేరు వేరు అంశాలు కావు. వస్తువుల ఉత్పత్తి జనాభాతో వీటికి అవినాభావ సంబంధం ఉన్నది."

"విదేశీయుల పరిపాలన కారణంగా పరిశ్రమలు అన్ని ప్రాంతాలలోనూ ఒకే విధంగా అభివృద్ధి చెందలేదు. రేవు పట్టణాలయిన మదరాసు, బొంబాయి, కలకత్తా నగరాలలోనే పరిశ్రమలు ఎక్కువగా పెంపొందినవి. ఇక్కడ పరిశ్రమలు పెంపొందే అవకాశమే లేకుండా కాన్పూరు, కోయంబత్తూరులలో కూడా పరిశ్రమలు పెంపొందినవి. పరిశ్రమలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వ పన్నుల పద్దున ఎక్కువ డబ్బు వసూలవుతుందనే కారణాన ఆ పద్దున ఆయా రాష్ట్రాలకు ఎక్కువ డబ్బు ఇవ్వాలని నిర్ణయిస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రాలే ఇంకా అభివృద్ధి చెందుతవి. వెనుకపడిన రాష్ట్రాలు అభివృద్ధిచెందే అవకాశం ఉండదు."

"పన్నులవల్ల రాష్ట్రాలకు ఆదాయం సమకూర్చే వనర్లు అంతగా లేవు. పోనీ ఉన్న పన్నులయినా ఇంకా ఎక్కువ చేయడానికి వీలులేని పన్నులు."

న్యాయశాఖమంత్రికి భార్యావియోగం

హైదరాబాదు, ఫిబ్రవరి 12: న్యాయ, దేవాదాయ ధర్మాదాయాల శాఖలమంత్రి శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడుగారి భార్య శ్రీమతి గ్రంథి వెంకటలక్ష్మీదేవమ్మ ఉస్మానియా ఆసుపత్రిలో నిన్న మరణించారని తెలియచేస్తున్నందుకు విచారిస్తున్నాము.

కడుపులోనొప్పి బాధకు చికిత్స చేసేందుకు ఆమెను నిన్న ఉదయమే ఆసుపత్రిలో చేర్చారు. శస్త్రచికిత్స చేయగా ఆమె మరణించారు. దహనక్రియలకు శేషాన్ని నిన్నరాత్రి నరసాపురంకు తీసుకువెళ్లారు. పలువురు మిత్రులువచ్చి మంత్రిని పరామర్శించి వెళ్లారు. నలుగురు కుమారులూ, ఒక కుమార్తె వున్నారు.

గుంటూరు, మద్రాసు, హైదరాబాద్ నిలువునమరించి రాక!

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు.

* గుంటూరు *
ప్రతినెల 13 వ తేదీ. ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు ఫోన్: 131

* మదరాసు *
ప్రతి నెల 14, 15 అండాసిడర్ హోటల్, 151 మౌంట్‌రోడ్, ఫోన్: 84291

* హైదరాబాదు *
ప్రతి నెల 27 తేదీ. తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠీ రోడ్, ఫోన్: 5591

సంప్రదింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు విమానంలో వెళ్లుడు.

"నవరత్న కల్ప వాడండి"

వజ్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు ఏలమణులువగైరా తొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు బోదకాలు, భగందరము, బొల్లి, నాడీవ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం, దీర్ఘవ్యాధులు, నూత్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది.

ఉచిత లిటరేచరుకు క్యాంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

రివైజ్డు ఎడిషన్ వెలువడినది

కీ॥ శే॥ పండిత వంగూరి సుబ్బారావుగారి

'ఆంధ్ర వాఙ్మయ చరిత్రము'

శ్రీ నిడదవోలు వేంకటరావు, ఎం. ఎ., గారి పీఠిక, అనుబంధములతో.

చక్కని ముద్రణము-చిత్రపట సంశోభితము. అందమైన జాకెట్‌తో-వెల రు. 10. పోస్టేజీ రు. 1. వి. పి. పద్ధతిలేదు.

కమల పబ్లిషింగ్ హౌస్,
నరసాపురం పో॥ గో॥ జిల్లా.





Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌన్‌టెన్ కలాలకు చాలా మంచివి.

తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1.

పొరుగు పసి బిడ్డనుగూర్చి నేను చింతిస్తున్నాను

అయ్యో! మా పొరుగు శిశువు ఎల్లప్పుడూ ఏడుస్తూవుంటాడు. సుఖముగా నిద్రపోవుచున్నవన్ను లేపుతుంటాడు. పాయంత్రం మేము కైద విహారానికి వెళ్లునప్పుడు, దాది విజంగా వానితో విసిగిపోతుంటుంది. అతడు ఎంతో చీకాకుగా చిరచిర లాడుతుంటాడు. మా అమ్మ అతనికి 'గ్లేక్సో'ను ఇవ్వమని వాని తల్లికి నంహా యిస్తే బాగుండును. నాకు 'గ్లేక్సో' యివ్వక ముందు నేనెంత బాధపడుతుండే వాడినో నాకు జ్ఞాపకమున్నది. 'గ్లేక్సో' శుద్ధమైన, పుష్టికరమగు పాల-ఆహారము. ఎముకలను, పండ్లను, దృఢపర్చుటకు విటమిన్ డి యున్నూ, రక్షణకి ఐరన్, టీనిలో చేర్చబడినవి.

నేను గ్లేక్సోను సిఫారసు చేయుచున్నాను

Glaxo

ఇది పసిబిడ్డలకు శుద్ధమైన పాల-ఆహారము

* గ్లేక్సో చేరి వుపయోగ మగు ఒక తరహా (రకానికి (పాలు బట్టించి నప్పుడు) 8 అంగాం పొడుగు లక్షణము. "గ్లేక్సో", పెద్దలోపల, మందపు 2 పటు వంటిది.

గ్లేక్సో లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్., బొంబాయి • కలకత్తా • మద్రాసు • న్యూఢిల్లీ

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press, No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.